నవతెలంగాణ

ఆదిలాబాద్

1

శనివారం | డిసెంబర్ 09, 2023 | www.navatelangana.com

సర్వసభ్య సమావేశ వాల్‌పోస్టర్లు విడుదల

నస్పూర్ : డిసెంబర్ 10న ఆదివారం మైనింగ్ స్టాప్ జనరల్ బాడీ సమావేశ వాల్‌పోస్టర్లను ఎస్ఆర్పి-1 గనిపై మైనింగ్ స్టాప్ నాయకులు శుక్రవారం విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం సీసీసీలోని నర్సయ్య భవన్‌లో జనరల్ బాడీ సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొమిడి రాజ్‌కుమార్ హాజరవుతారని పేర్కొన్నారు. శ్రీరాంపూర్ ఏరియా మైనింగ్ స్టాఫ్ అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మైనింగ్ స్టాఫ్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి వంగరి రాజేశ్వరరావు, శ్రీరాంపూర్ మైనింగ్ స్టాఫ్ ఇన్‌చార్జి మారపల్లి బాపు, మైనింగ్ స్టాఫ్ నాయకులు బాలకృష్ణ, విజయ్, సదయ్య పాల్గొన్నారు.



ప్రజా దర్బార్‌కు వికలాంగుడు

నవతెలంగాణ-తాంసి

తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌కు మండల కేంద్రానికి చెందిన వికలాంగుడు మొట్టె విద్యాధర్ వెళ్లాడు. భార్యతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డికి తన గోడును వినిపించి వినతిపత్రం అందజేశారు. రోడ్డు ప్రమాదంలో చేయి కోల్పోయానని, ఉండడానికి ఇల్లు కూడా లేదని విన్నవించాడు. కుటుంబ పోషణకు ప్రభుత్వ పరంగా ఉపాధి కల్పించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని వినతిపత్రం అందజేశాడు. నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రెండవ రోజే ప్రజాదర్బార్‌లో రేవంత్‌రెడ్డిని కలవడం సంతోషంగా ఉందన్నారు.



బోథ్‌ను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

- ఆదిలాబాద్ జిల్లా దత్తత హామీ నెరవేర్చాలి
- సీఎం రేవంత్‌కు ఎంపీ సోయం లేఖ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రజల ఆకాంక్ష కనుగుణంగా కొత్తగా కొలువుదీరిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం జిల్లా వాసులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలని ఎంపీ సోయం బాపురావు కోరారు. ఈ మేరకు ఢిల్లీ నుండి కొత్త సీఎంకు లేఖ రాశారు. ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లాలో కొత్తగా బోథ్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ప్రజల నుండి వచ్చిన ఆందోళన మేరకు రేవంత్‌రెడ్డి జిల్లాలో పర్యటించి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. అంతేగాక బోథ్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అగ్నిమాపక కేంద్రం, కుప్టి ప్రాజెక్టు మంజూరు చేసి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలుపుకోవాలని ఎంపీ కోరారు. రాష్ట్రంలోనే వెనుకబడ్డ ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసుల ప్రధాన సమస్య పోడు భూములకు పట్టాలు అందించి, ఆదివాసీ గిరిజనుల చట్టాలు, హక్కులను కాపాడాల్సిన బాధ్యత కొత్త సీఎంపై ఉందని తెలిపారు. ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని, గత సీఎం వద్ద పెండింగ్‌లో ఉన్న ఎస్‌టిసి మంజూరు చేయాలని కోరారు. వెనుకబడిన జిల్లాను దత్తత తీసుకుంటామని ఎన్నికల ప్రచారంలో రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ నెరవేర్చుకుని ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలని ఆ లేఖలో కోరారు.

క్రీడా ప్రాంగణాల్లో పిచ్చి మొక్కలు తొలగించాలి



నవతెలంగాణ-తాండూర్

పంచాయతీలలోని క్రీడా ప్రాంగణాల్లో పిచ్చి మొక్కలు తొలగించి క్రీడాకారులకు అనువుగా ఉంచాలని ఎంపీడీవో వి.ప్రవీణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం కిష్టంపేట గ్రామ పంచాయతీని సందర్శించారు. వచ్చే సంవత్సరానికి నర్సరీల్లో పనులు వేగవంతం చేయాలన్నారు. కవర్లలో విత్తనాలను నాటి బెడ్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రామపంచాయతీ పరిధిలోని తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, పల్లె ప్రకృతి వనాలు, రైతువేదిక, మండల ప్రాథమిక పాఠశాల కాంపౌండ్ వాల్‌ను పరిశీలించారు. గ్రామ పంచాయతీలోని పారిశుద్ధ పనులను పరిశీలిస్తూ క్రమం తప్పకుండా పారిశుద్ధ పనులను నిర్వహించాలని ఆదేశించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి బాబురావు, ఫీల్డ్ అసిస్టెంట్ బుచ్చయ్య ఉన్నారు.

టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఉద్యోగుల సంబరాలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వానికి టీఎన్జీవోస్ సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా పట్టణంలోని కలెక్టరేట్ ఎదుట శుక్రవారం సంబరాలు నిర్వహించారు. టపాసులు కాల్చి ఉద్యోగులు స్వీట్స్ పంచుకున్నారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్, ప్రధాన కార్యదర్శి ఏ.నవీన్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిర్మల్‌రెడ్డి, గోపి, రాజేశ్వర్, చంద్రమోహన్, సంతోష్, దిరేశ్, మాణిక్, నారాయణ, వెంకటేష్, నర్సిములు, సుజాత, హారతి, లక్ష్మి, రజిత, ఆశాజ్యోతి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ పట్టణంలోని రిమ్స్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల నిమిత్తం 9న శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు రిమ్స్ హాస్పిటల్, కలెక్టర్‌చౌక్, సప్తగిరి కాలనీ, ఓల్డ్ హౌసింగ్ బోర్డ్, కైలాస్ నగర్, టీచర్స్ కాలనీ, సంజయ్‌నగర్ ఏరియాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులందరు ఈ అంతరాయానికి సహకరించాలని కోరారు.

జనవరి 21న సైనిక్ పాఠశాల ప్రవేశపరీక్ష

నవతెలంగాణ-నస్పూర్

2024-25 విద్యా సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరంలో గల కోరుకొండ సైనిక్ పాఠశాలలో 6,9 తరగతులలో ప్రవేశం కొరకు జనవరి 21న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నామని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ఎస్ శాస్త్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆల్ ఇండియా సైనిక్ పాఠశాలలో ప్రవేశం కొరకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ద్వారా జారీ చేయబడిన పబ్లిక్ నోటీస్ ప్రకారం దేశంలోని 33 సైనిక్ పాఠశాలల్లో ప్రవేశం కొరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

గ్యారెంటీలపై గంపెడాశలు..!

- నేటి నుంచి మహిళలకు ఉచిత ప్రయాణం
- పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లోనే వర్తింపు
- ప్రతి రోజూ 15లక్షల మందికి ప్రయోజనం
- మన రాష్ట్ర పరిధిలో ప్రయాణించేందుకు అనుమతి
- మిగతా హామీల అమలుపై జనాల్లో సర్వత్రా ఆసక్తి

కొత్త ప్రభుత్వం కొలువు దీరింది. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలపైనే అందరి దృష్టి కేంద్రీకృతమవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ప్రకటించింది. చెప్పినట్లుగానే తొలి గ్యారెంటీలోగా భాగంగా మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు సిద్ధమైంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం నుంచి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించేందుకు అధికారులు చర్యలు ప్రారంభించారు. మధ్యాహ్నం నుంచి ఈ ఉచిత ప్రయాణానికి అంకురార్పణ చేయనున్నారు. పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లోనే ప్రయాణించేందుకు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆధార్‌కార్డు లేదంటే ఏదేని గుర్తింపు కార్డు ఉంటే సరిపోతుందని చెబుతున్నారు. ఈ పథకం ప్రారంభంతో ఉమ్మడి జిల్లా పరిధిలో ప్రతి రోజూ సుమారు 15లక్షల మంది మహిళా ప్రయాణికులకు ప్రయోజనం కలగనుందని అధికారవర్గాలు చెబుతున్నాయి. వీటితో పాటు రూ.500లకే గ్యాస్ సిలిండర్, మహాలక్ష్మీ పథకంలో భాగంగా రూ.2500వరకు అందించేందుకు ప్రభుత్వం దృష్టిసారిస్తున్నట్లు తెలుస్తోంది.



ఉమ్మడి జిల్లాలో పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల వివరాలు

డిపో	పల్లెవెలుగు	ఎక్స్‌ప్రెస్
ఆదిలాబాద్	72	30
ఆసిఫాబాద్	57	04
భైంసా	66	10
మంచిర్యాల	92	22
నిర్మల్	72	36
ఉట్నూర్	26	00

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పడమే కాకుండా వాటిని చట్టబద్ధం చేస్తామని హామీనిచ్చింది. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మిన జనం అధికారాన్ని కట్టబెట్టారు. ప్రభుత్వం ఏర్పడిన మరునాడే ఆరు గ్యారెంటీల అమలుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా తొలిగా కర్ణాటక తరహాలో మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రవేశం కల్పించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే ప్రభుత్వం నుంచి ఆర్టీసీ అధికారులకు వీటికి సంబంధించి ఆదేశాలు జారీ అయ్యాయి. మార్గదర్శకాలను కూడా రూపొందించారు. ఇందులో భాగంగా వయసుతో సంబంధం లేకుండా మహిళలందరూ మన రాష్ట్ర పరిధిలో ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించేందుకు అవకాశం కల్పించింది. మహిళా ప్రభుత్వ ఉద్యోగులకు సైతం ఈ సౌకర్యం వర్తించనుంది. గుర్తింపు కోసం ఆధార్‌కార్డు వెంట ఉంటే సరిపోతుందని అధికారులు చెబుతున్నారు.



15లక్షల మందికి ప్రయోజనం..!

రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ ఉచిత ప్రయాణ సౌకర్యంతో ఉమ్మడి జిల్లాలో సుమారు 15లక్షల మందికి ప్రయోజనం కల్పించనుంది. ఆదిలాబాద్ రీజియన్ పరిధిలో ఆరు డిపోల పరిధిలో 600బస్సులు ఉండగా ఇందులో 487 పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులు ఉన్నాయి. ప్రతి రోజూ 40లక్షల మంది వరకు ఆర్టీసీ బస్సుల్లో రాకపోకలు సాగిస్తున్నారు. ఇందులో సుమారు 15లక్షల మంది వరకు మహిళా ప్రయాణికులు ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. మన రాష్ట్ర పరిధిలో ఎక్కడైనా ఉచితంగానే ప్రయాణించేందుకు వెసులుబాటు కల్పించింది. ప్రతిరోజూ వందల మంది ప్రభుత్వ, ప్రయివేటు మహిళా ఉద్యోగులు విధి నిర్వహణ నిమిత్తం జిల్లా కేంద్రాలు, ముఖ్య పట్టణాల నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. వీరిలో ఒక్కో ఉద్యోగి టికెట్ కోసం రోజూ రూ.100 నుంచి రూ.200ల వరకు ఖర్చు చేసేవారు. ఈ లెక్కన ప్రతి నెలా రూ.3వేల నుంచి రూ.6వేల వరకు కేవలం బస్సు టికెట్ల కోసమే వెచ్చించేవారు. కానీ ప్రభుత్వం కల్పించిన సౌకర్యంతో ఈ అదనపు ఆర్థిక భారం తప్పనుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఆరు గ్యారెంటీల అమలుపై ఆశలు..!

రాష్ట్రంలో అత్యధిక మంది ప్రజలు కోరుకున్నట్లుగానే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. ఇప్పుడంతా ఆ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపైనే ఆసక్తి నెలకొంది. ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతో పాటు మహాలక్ష్మీ కింద రూ.2500లు ఆర్థిక సాయం, రూ.500లకే గ్యాస్‌సిలిండర్, రైతుభరోసా కింద రైతులు, కౌలు రైతులకు రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, వరి పంటకు రూ.500బోనస్, ఇందిరమ్మ ఇండ్లకు రూ.5లక్షలు, ఉద్యమకారులకు రూ.250 చ.గజాల ఇంటి స్థలం, యువ వికాసం కింద విద్యార్థులకు రూ.5లక్షల భరోసా కార్డు, మండలానికో ఇంటర్నేషనల్ స్కూల్, గృహజ్యోతి కింద రూ.ప్రతి కుటుంబానికి 200యూనిట్ల ఉచిత విద్యుత్, చేయూత కింద రూ.4వేల నెలవారి పింఛన్లు, రూ.10లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా పథకాలను వర్తింపజేయడంపై జనం ఆశగా ఎదురుచూస్తున్నారు. ఆయా పథకాలను వంద రోజుల్లోగా అమలు చేస్తామని ప్రకటించడంతో జనంలో ఆసక్తి నెలకొంది. ఈ పథకాలు సక్రమంగా అమలైతే పేదలకు న్యాయం జరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

గుర్తింపు సంఘం ఎన్నికల్లో బీఎంఎస్‌ను ఆశీర్వదించండి



నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో సింగరేణి కాల్ మైన్స్ కార్మిక సంఘ్ కాగడా గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య కార్మికులను కోరారు. శుక్రవారం ఏరియా కార్యదర్శి నాతాడు శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన ఆర్కే-5 గనిలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. బొగ్గు గని కార్మికుల చరిత్రలో 11వ వేతన ఒప్పందం చారిత్రాత్మకమైన, సంచలనాత్మకమైన ఒప్పందం భారతీయ మజ్దూర్ సంఘ్ జాతీయ నాయకులు బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ సీఎంపిఎఫ్ ట్రస్ట్ సభ్యులు కొత్తకాపు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిందన్నారు. మెరుగైన వేతన ఒప్పందం జీవిత భత్యాలు, అలవెన్సులు 19 శాతం మినిమం గ్యారెంటెడ్ బెనిఫిట్ 5శాతం కోల్ ఫీల్డ్ అలవెన్స్ సాధించామని పేర్కొన్నారు.కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ భవిష్య నిధిలో జరిగిన రూ.1362 కోట్ల రూపాయల కుంభకోణంపై విచారణ జరిపించి, రూ.1362 కోట్ల రూపాయలను భవిష్య నిధిని తిరిగి సీఎంపిఎఫ్ ట్రస్ట్‌కు జమ చేయడానికి కృషి చేస్తుందని తెలిపారు. సీఎంపీఎఫ్ భవిష్య నిధి అవినీతికి తావు లేకుండా ఉండేందుకు డిజిటల్ ఆన్‌లైన్ పద్ధతిని బిఎంఎస్ కృషి ఫలితంగా త్వరలోనే అందుబాటులోకి రానుందని, మెరుగైన సేవలు అందించడానికి నిరంతరం బిఎంఎస్ కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా కోట్లాది రూపాయల కుంభకోణాలపై నిరంతరం న్యాయపోరాటం చేస్తూ, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తుందని తెలిపారు. కార్మిక హక్కుల రక్షణకు, సంస్థ పరిరక్షణకు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) అవిశ్రాంతంగా కృషి చేస్తుందని పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం స్వచ్ఛమైన తాగునీరు కోసం, మెరుగైన రోడ్లు, కేంద్రీయ విద్యాలయాల ద్వారా కార్పొరేట్ విద్యను అందించేందుకు, కార్మికుల ఆరోగ్య విషయంలో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు కృషి చేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు కాశెట్టి నాగేశ్వరరావు, రాగం రాజేందర్, కాశవేణి సంపత్, దొంతుల రాజేందర్, గూడ శ్రీకాంత్‌రెడ్డి, పోచంపల్లి భీమయ్య, కాంపెల్లి తిరుపతి, మోతే ఓదెలు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

గోపాలకృష్ణుని విగ్రహ ప్రతిష్ఠాపన



నవతెలంగాణ-తాంసి

శ్రీగోపాలకృష్ణుని విగ్రహ ప్రతిష్టాపనను శుక్రవారం మండల కేంద్రంలోని రామేశ్వర ఆలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురువారం నుండి యజ్ఞ పూజ భజన కార్యక్రమాలు నిర్వహించి శుక్రవారం వేద పండితుల పూజా కార్యక్రమాలతో విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. గ్రామంలోని యాదవులు, శ్రీకృష్ణుని భక్తులు, మహిళలు మంగళహారతులతో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. వేద పండితులు వీరయ్య, సతీష్ యజ్ఞం నిర్వహించి విగ్రహాన్ని ప్రతిష్టాపన చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్వప్న రత్నప్రకాష్, గ్రామ ప్రముఖులు రామన్న యాదవ్, మహేందర్‌రెడ్డి, రాకేష్ యాదవ్, వెంకటరెడ్డి, స్వామిరెడ్డి, భూమన్న పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని

రోడ్డెక్కిన డిగ్రీ విద్యార్థినులు

- కళాశాల నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ
- అధికారులు నచ్చజెప్పినా వినని వైనం
- ప్రిన్సిపాల్ సస్పెండ్‌తో ఆందోళన విరమణ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

తమ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.దివ్యరాణి తమ పట్ల వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదని, ఆమెను సస్పెండ్ చేయాలంటూ బూరుగూడ గిరిజన గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థినులు శుక్రవారం రోడ్డెక్కారు. ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలంటూ కళాశాల నుండి విద్యార్థినులు కలెక్టరేట్ వరకు ర్యాలీగా చేరుకొని ధర్నా నిర్వహించారు. ప్రిన్సిపాల్ దివ్యరాణి తమను మానసికంగా వేధిస్తోందని, ఆమెను సస్పెండ్ చేయాలని ఆందోళన కొనసాగించారు. కళాశాలకు వచ్చే ఆహార పదార్థాలను బయటకు తీసుకెళ్తున్నారని, ఉన్నతాధికారులు వచ్చినప్పుడు తమకు కనీసం కలిసే అవకాశం కూడా ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ఇదేమని ప్రశ్నిస్తే బాత్రూమ్‌ల వద్ద నిలబెట్టడం, చెప్పుల వద్ద కూర్చోబెట్టి అన్నం తినమనడం లాంటివి చేస్తున్నారని బోరున విలపించారు. నాణ్యమైన వస్తువులు తమకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ బాధను ఎవరికి చెప్పినా పట్టించుకోవడం లేదని, అందుకే రోడ్డెక్కినట్లు వివరించారు. దాదాపు 300 మంది వరకు విద్యార్థినులు కలెక్టరేట్‌కు చేరుకున్నారు. గతంలో గిరిజన జూనియర్ కళాశాల విద్యార్థులు ధర్నా చేయగా, ప్రస్తుతం డిగ్రీ కళాశాల విద్యార్థులు ధర్నా చేయడం చర్చకు దారి తీసింది.

అధికారులు నచ్చజెప్పినా వినని వైనం





విద్యార్థినులు పెద్ద ఎత్తున కలెక్టరేట్‌కు చేరుతున్నారని సమాచారం మేరకు డీఆర్‌ఓ సురేష్, డిటిడిఓ రమాదేవి, డిఎస్‌పి వెంకటరమణ, పిటిజి ప్రిన్సిపాల్ సురేష్, ఎస్సైలు మహేందర్, ప్రవీణ్, తేజస్విని అక్కడికి చేరుకొని విద్యార్థులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ వారు విన్పించుకోలేదు. దీంతో గిరిజన శాఖ అసిస్టెంట్ కమిషనర్ సోమనాథ్ శర్మతో పిటిజి ప్రిన్సిపాల్ సురేష్ ఫోన్‌లో మాట్లాడి విద్యార్థినులతో మాట్లాడించారు. ఆయన హామీ ఇచ్చినప్పటికీ విద్యార్థినులు ధర్నా విరమించలేదు.

ప్రిన్సిపాల్ సస్పెండ్‌తో ధర్నా విరమణ

ఐదుగురు విద్యార్థినుల బృందాన్ని అధికారులు కలెక్టర్ బోర్కడే హేమంత్ వద్దకు తీసుకెళ్లారు. వారు వినతిపత్రం అందజేసి సమస్యలు చెప్పుకొచ్చారు. అప్పటికే అసిస్టెంట్ కమిషనర్ సోమనాథ్ శర్మ ప్రిన్సిపాల్ దివ్యరాణిని సస్పెండ్ చేసినట్లు అధికారులకు తెలియజేశారు. వారు బయటకు వచ్చి విద్యార్థినులతో జరిగిన విషయాన్ని చెప్పడంతో వారు శాంతించారు. ఒకవేళ ప్రిన్సిపాల్ దివ్యరాణి మళ్లీ కళాశాలకు వస్తే మళ్లీ రోడ్డెక్కుతామని హెచ్చరించారు. మధ్యాహ్నం కల్లా అసిస్టెంట్ సెక్రటరీ సోమనాథ్ శర్మ కళాశాలకు చేరుకొని విద్యార్థినులతో మాట్లాడి ధైర్యం చెప్పడంతో పాటు కమిషనర్ నవీన్ నికోలస్ ఇచ్చిన సస్పెన్షన్ ఉత్తర్వుల గురించి వివరించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
శనివారం | డిసెంబర్ 09, 2023 | www.navatelangana.com

ఎమ్మెల్యే కోవ లక్ష్మికి సన్మానం

నవతెలంగాణ-నార్నూర్

ఆసిఫాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి భారీ మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసానికి మండల బీఆర్ఎస్ నాయకులు వెళ్లి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. భారీ మెజారిటీతో తనను గెలిపించినందుకు ప్రజలకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. మండలాన్ని అన్ని రంగాల్లో



అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. సన్మాన కార్యక్రమంలో ఎంపీపీ కనక మోతుబాయి, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ జాదవ్, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు రూపదేవ్, నాయకులు సయ్యద్ ఖాసిం, మడావి రూపదేవ్, రాథోడ్ రమేష్, జాదవ్ పరమేశ్వర్, కుమ్ర రాహుల్, కనక ప్రభాకర్, ఉప సర్పంచ్ విష్ణు, మల్కు పటేల్, మానిక్ రావ్, శశాంక్ ఉన్నారు.

గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-కుభీర్

మండలంలోని కుప్టి గ్రామానికి గత కొన్ని సంవత్సరాలుగా బస్ సౌకర్యం లేకపోవడంతో గ్రామస్తులు, ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందిన పవార్ రామారావు పటేల్ ఎన్నికల సందర్భంలో గ్రామానికి వచ్చారు. గ్రామస్తులందరూ కలిసి గ్రామానికి బస్ సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. శుక్రవారం ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్‌కు కుప్టి గ్రామస్తుల ఆధ్వర్యంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గ్రామానికి బస్ సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముధోల్ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద ప్రజలకు అందుబాటులో ఉండి వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చేసే బాధ్యత తనపైన ఉందని అన్నారు. అదే విధంగా త్వరలోనే కుప్టి గ్రామానికి బస్ సౌకర్యం కల్పించి, ప్రజలకు రవాణా వ్యవస్థ చేపట్టేలా కృషి చేస్తానని అన్నారు. మీరు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాయినాథ్, రాందాస్, కిషన్, రాజన్న, మోహన్, లింగం శ్రీనివాస లక్ష్మణ్, శ్రీనివాస్ ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-కడెం

దస్తురాబాద్ మండల కేంద్రానికి చెందిన యువకుడు నాగచైతన్య(16) ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతానికి గురి కాగా ఎడమ కాలు పూర్తిగా కోల్పోయాడు. అతని చికిత్సకు డాక్టర్లు రూ.10లక్షల వరకు అవుతుందని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మానవసేవే మాధవసేవ గ్రూప్ ఫౌండర్ శేట్‌పెల్లి మహేందర్ వారి గ్రూపు ద్వారా రూ.5వేలు ఆర్థిక సాయాన్ని తమ సభ్యులచే శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మానవసేవే మాధవసేవ సభ్యులు మాట్లాడుతూ నాగచైతన్య చికిత్సకు ఇంకా దాతలు ఎవరైనా ముందుకు వచ్చి అతని చికిత్సకు ఆర్థికంగా సహాయ పడాలని కోరారు. అలాగే తమ గ్రూపు ద్వారా నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు అల్లంల పవన్, శివ, సాయి, రాకేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల అమలుకు ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-లక్ష్మణచాంద

కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు కృషి చేస్తోందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు వొద్మల రాజేశ్వర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆదరించి కాంగ్రెస్‌ని అధికారంలోకి తీసుకు వచ్చిన రాష్ట్ర ప్రజల ఋణం తీర్చుకుంటామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కల సాకారం చేసిన కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా శనివారం నిర్మల్ ఆర్టీసీ డిపో నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం ప్రారంభం చేస్తున్నట్టు రాజేశ్వర్ తెలిపారు. ప్రతీ మహిళ తమ ఆధార్ కార్డు, ఏదైనా గుర్తింపు కార్డు, చూపించి ఉచితంగా బస్సులో ప్రయాణం చేయవచ్చని అన్నారు.

అనుమతులు లేకుండా పత్తి కొనుగోళ్లు చేయొద్దు



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

ఏజెన్సీ ప్రాంతాల్లో చట్టప్రకారం అనుమతి లేకుండా ఎటువంటి పత్తి కొనుగోళ్లు చేయరాదని ఆదివాసీ యువజన సంఘం నాయకులు ఆత్రం వినోద్ మాట్లాడుతూ శుక్రవారం కేంద్రంలోని కుమురం భీమ్ భవన్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలైన ఆదిలాబాద్ రూరల్ మండలంలోని ఏజెన్సీ గ్రామాల్లో కొందరు దళారులు అక్రమంగా ఎటువంటి లైసెన్స్ లేకుండా పత్తి కొనుగోలు చేస్తున్నారని అన్నారు. ఆదివాసులను మోసం చేసి అతి తక్కువ ధరకే వారి దగ్గరనుంచి తీసుకొని అక్రమాలకు పాలుపడుతున్నారని అన్నారు. పత్తి కొనుగోలు చేస్తున్న దళారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సబంధిత అధికారులను కోరుతూ మరీ ఏజెన్సీ ప్రాంతాలలో చట్ట ప్రకారం ఎటువంటి కొనుగోళ్లు చేయరాదన్నారు. వెంటనే సంబంధిత అధికారులు, దళారులపై చర్యలు తీసుకొని వెంటనే వారి కొనుగోలు దుకాణాలను బంద్ చేయించాలని కోరుతున్నామని అన్నారు. ఆదివాసీ జిల్లా యువజన సంఘం డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కుంర అశోక్, పీడీఎస్‌యూ ఏర్మా జంగు, మెస్రం సుభాష్, సాయిరాం, భీంరావ్, నాగోరావ్, ప్రశాంత్, రాకేష్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరుకోవాలి

- డిగ్రీ కళాశాలల అసిస్టెంట్ సెక్రటరీ సోమనాథ్ శర్మ



నవతెలంగాణ-ఆసిఫాబాద్

విద్యార్థులు తమ చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని గురుకుల డిగ్రీ కళాశాలల అసిస్టెంట్ సెక్రటరీ సోమనాథ్ శర్మ అన్నారు. శుక్రవారం ఆయన డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి, గురుకులాల సమన్వయాధికారి గంగాధర్‌తో కలిసి డిగ్రీ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు రెగ్యులర్ అకాడమిక్‌తో పాటుగా ఐఐటీ, సీఏటీ, జీఆర్ఈ, లాంటి ప్రత్యేక కోచింగ్ ఇస్తున్నామని అన్నారు. గిరిజన విద్య కోసం గురుకులం నిరంతరం ఒక కొత్త కార్యాచరణతో ముందుకు సాగుతుందని అన్నారు. అంతేకాకుండా ఉద్యోగ అవకాశాలు కల్పించే డేటా సైన్స్, మొబైల్ అప్లికేషన్ తదితర రంగాల్లో తమ అభిరుచులకు అనుగుణంగా లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని శ్రమించాలన్నారు. గురుకులం వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రతి గిరిజన డిగ్రీ కళాశాలలో పీజీ కోర్సులను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. జిల్లాలోని విద్యార్థులు ఈ సదవాకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ వేధిస్తున్నారని విద్యార్థులు, అధికారుల దృష్టికి తీసుకురావడంతో ప్రస్తుత ప్రిన్సిపాల్ దివ్యరానిని విధుల నుంచి తప్పించినట్లు తెలిపారు. విద్యార్థులు తమ చదువును నిర్లక్ష్యం చేయకుండా మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అందుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ, స్థానిక పీటీజీ ప్రిన్సిపాల్స్ రాజేంద్రప్రసాద్, సురేష్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-కడెం

లింగాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో 33కేవీ మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ సుమన్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కడెం, బెల్లాల్, లింగాపూర్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

పత్తి, కంది పంటల దిగుబడుల్లో రైతులకు కన్నీళ్లే



వర్షానికి తడిసిన పత్తిపంట

నవతెలంగాణ-తాంసి

ఆరుగాలం కష్టపడి పంటలు పండించిన రైతులకు కన్నీళ్లు తప్పడం లేదు. మిచౌంగ్ తుఫాన్‌తో వాతావరణంలోని ఏర్పడిన మార్పులతో పంటలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. దీంతో పంటల దిగుబడి తగ్గి రైతు నష్టాల ఊబిలోకి నెట్టివేయబడుతున్నాడు. తాంసి మండలంలో 17.171 ఎకరాల్లో సాగుభూమి ఉండగా 14.599 ఎకరాల్లో పత్తి పంట సాగవుతోంది. సోయా 1.399 ఎకరాల్లో సాగవుతోంది. భీంపూర్ మండలంలో 30.309 ఎకరాల సాగుభూమి ఉండగా, 25.690 ఎకరాల్లో పత్తి, 3.369 ఎకరాల్లో కంది సాగవుతోంది. తుఫాను కారణంగా రైతులు పండించిన పత్తి, కంది పంటల దిగుబడి రాక రైతులకు అపార నష్టమే మిగిల్చింది. పంటలు వేసుకొనే సమయంలో వర్షాలు సమృద్ధిగా కురియడంతో పంటలు బాగానే మొలకెత్తాయి. అడప దడపా పంటలకు అనుకూలంగా వానలు కురియడంతో రైతుల కండ్లలో ఆనందం వెల్లివిరిసింది. సెప్టెంబర్, అక్టోబర్, మాసంలో వర్షాలు అధికంగా కురిసినప్పటికీ పంటలకు అంతగా నష్టం కలగలేదు. కాని గత వారం రోజులుగా తుఫాను కారణంగా వర్షంతో పాటు పొగ మంచు కారణంగా చేతికందిన పత్తి పంట పూర్తిగా నల్లబడిపోయింది. కంది పంట పూత దశలో ఉన్నది. కంది పంట పొగమంచు కారణంగా పూత పూర్తిగా రాలిపోయి పురుగుల బెడద అధికంగా కావడంతో కంది పంట పూర్తిగా నష్టం వాటిల్లుతోంది. చేతికి అందిన పంటలు వాతావరణం కారణంగా నష్టం వాటిల్లడంతో రైతులు ఏమి చేయని స్థితిలో దిగాలుగా ఉంటున్నారు. కనీసం పంటలకు పెట్టిన దిగుబడి అయిన చేతికి వస్తుందో రాదో అని రైతులు ఆందోళన చెందుతున్నారు.

పత్తి, కంది దిగుబడి తగ్గింది

నేను 15 ఎకరాల్లో పత్తి, కంది పంట వేశాను. ఎకరాకు దాదాపుగా రూ.25 వేల నుంచి 30 వేల వరకు ఖర్చు చేశాను. మొదట పత్తి తీయగా ఎకరాకు నాలుగు క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. మరోసారి పత్తి తీసే సమయంలో తుఫాను రావడంతో చేనులో ఉన్న పత్తి పూర్తిగా తడిసి నల్లబడి పోయింది కూలీలు కూడా దొరకడం లేదు. కంది పంట ఆశాజనకంగా ఉన్న సమయంలో పొగ మంచు కారణంగా పూత ఖాత పూర్తిగా రాలిపోయింది. చేతికి అందిన పంటలు వాతావరణం కారణంగా నష్టం వచ్చింది. ఎకరాకు ఆరు క్వింటాళ్లు కూడా పడే పరిస్థితి లేదు.



సోము మహేందర్ రెడ్డి, రైతు తాంసి

అడవి పందుల దాడిలో పత్తి పంట నష్టం

నవతెలంగాణ-తలమడుగు

అతివృష్టి, అనావృష్టి, గింజలు మందులు పెరిగిన అధిక ధరలతో రైతులు రాత్రింబవళ్లు కష్టపడి సాగు చేసిన పంటలను అడవి పందులు దాడి చేసి పత్తి పంటను పూర్తిగా ధ్వంసం చేసినట్టు పల్సి(బి) తండ గ్రామానికి చెందిన రైతు అంగూర్ ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజుల కింద అడవి పందులు ఆరు ఎకరాల్లో పత్తి పంట వేయగా రాత్రుల్లో అడవి పందులు చొరబడి పత్తిని విరిచి వేయడం పత్తితో పాటు పూత, కాయలు నేల రాలుతున్నాయని అన్నారు. పత్తి చేతికొచ్చే దశలోనే లక్షలాది రూపాయల పత్తి పంట నష్టపోయినట్లు తెలిపారు. ఇటు వాతావరణం అనుకూలించక పోవడం ఎరువులు, విత్తనాల అధిక ధరలు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక ప్రతి ఏటా ఆర్థికంగా నష్టపోతున్నామని తెలిపారు. అడవి జంతువుల వల్ల ప్రతి సంవత్సరం పంట నష్టపోతున్నట్లు తెలిపారు. అడవి పందుల దాడిలో నష్టపోయిన పత్తి పంటను అటవీ శాఖ బీట్ అధికారినీ స్వయంగా తీసుకెళ్లి పత్తి పంటను పరిశీలించారు. చేతికొచ్చేదశలోనే కండ్ల ముందే పత్తి పంట పూర్తిగా ధ్వంసం కావడంతో అప్పులన్నీ ఎలా తీర్చాలని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం నష్టపోయిన పత్తి పంట నష్టపరిహారాన్ని సంబంధిత శాఖ అధికారులు అందించారు. పేద రైతుకు ఆర్థికంగా న్యాయం చేయాలని కోరుతున్నారు.



అడవిపందుల కారణంగా నష్టపోయిన పత్తిపంటను పరిశీలిస్తున్న అటవీ అధికారి

నేటి నుంచి మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం

- మధ్యాహ్నం రెండు గంటల నుండి అమలు
- తెలంగాణలో ఎక్కడికైనా ప్రయాణించొచ్చు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం తాను ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగానే శనివారం నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణించేలా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆర్టీసీని ఆదేశించనుంది. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని చెప్పింది. సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా ఈ నిర్ణయాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆరు డిపోలు ఉన్నాయి. శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు ఈ సౌకర్యం ప్రారంభం కానున్నట్లు ఉమ్మడి జిల్లా ఆర్టీసీ ఆర్ఎం సొలొమాన్ తెలిపారు. తెలంగాణలో ఉన్న ప్రజలు 33 జిల్లాలో ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపారు. దీనికి సంబంధించి విధివిధానాలు ఇంకా రూపొందించలేదని, ప్రస్తుతానికి అమలు చేయడం జరుగుతుందని, అమలులో ఏమైనా సమస్యలు ఏర్పడితే పరిశీలిస్తామన్నారు. మహిళలు ఉచితంగా ప్రయాణించడం కోసం ఆధార్ కార్డును, ఏదైనా గుర్తింపు కార్డును చూపించాల్సి ఉంటుందని తెలిపారు.

డబ్బు ఆదా అవుతుంది

ఉట్నూర్ నుంచి విధుల నిర్వహణ నిమిత్తం ప్రతినిత్యం ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి ఆర్టీసీ బస్‌లో రాకపోకలు సాగిస్తుంటాను. ప్రతి నిత్యం బస్‌లో రావడం వెళ్లడంతో నెలకు సుమారుగా రూ.3వేలకు పైగా ఖర్చు అవుతుంది. నూతన ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం వెసులుబాటు కల్పించడంతో ఆ డబ్బు ఆదా అవుతుంది. మధ్య తరగతిలో ఉన్న మాకు ఆ డబ్బు చాలా ఉపయోగపడుతుంది. మహిళల కోసం ప్రభుత్వం ఈ సౌకర్యం చేపట్టడంతో ధన్యవాదాలు తెలుపుతున్నాను.



వినోద, ఉట్నూర్, ఉద్యోగి

రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణించొచ్చు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆరు బస్ డిపోలు ఉన్నాయి. ఈ డిపోల నుంచి ప్రయాణించే మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చు. పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులో ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుంది. దీనికి సంబంధించిన మార్గదర్శకాలు వచ్చాయి. నేడు మధ్యాహ్నం రెండు గంటలకు ఈ మహిళ పథకం అమలు కానుంది.



ఆర్టీసీ ఆర్ఎం సొలొమాన్

పేద కుటుంబాలకు చాలా మేలు

కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలో మహిళలకు ఆర్టీసీలో ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పించే గ్యారంటీ ఆనందంగా ఉంది. ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే బస్ చార్జీలు మధ్య తరగతి కుటుంబంపై భారంగా ఉండేది. ఈ పథకం ద్వారా పేద కుటుంబీకులకు మేలు జరుగుతుంది. దూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రానికి చదువుల కోసం వచ్చే విద్యార్థినులకు ఈ సౌకర్యం చాలా ఉపయోగపడుతుంది. నూతన ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్ కోసం ఏమైనా ప్రణాళికలు చేస్తుందని ఆశిస్తున్నాము.



జి.కళ్యాణి, విద్యార్థిని, ఆదిలాబాద్

రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు ఆపాలి

నవతెలంగాణ-తలమడుగు

మండల కేంద్రానికి సమీపంలోని 23వ గేటు వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణాన్ని ఆపాలంటూ గ్రామస్తులు, రైతులు శుక్రవారం సమావేశమై గ్రామ సభలో తీర్మానించారు. ఉండం, ఖోడద్ గ్రామాల వద్ద నిర్మించిన అండర్ బ్రిడ్జ్‌లలో అధికంగా నీరు నిలువ ఉండటంతో రైతులు కూలీలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఖోడద్ గ్రామ సమీపంలోని రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించగా అదే గ్రామానికి చెందిన రైతు గత రెండు సంవత్సరాల క్రితం ఎద్దుల బండితో అండ్ బ్రిడ్జి నీటి నుంచి వెళుతుండగా ఎద్దులతో పాటు ఎడ్ల బండి మునిగిపోవడంతో రైతు ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకున్నాడు. అండర్ బ్రిడ్జి నిర్మాణాల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయని ఉద్యేశంతో బ్రిడ్జి నిర్మించవద్దని రైతులు గ్రామస్తులు తీర్మానించారు. ఈ గ్రామసభలో సర్పంచ్ కళ్లెం కరుణాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ సత్యపాల్, గ్రామస్తులు వెంకన్న, ఊశన్న, నర్సారెడ్డి, రమాకాంత్, ఆనంద్ ఉన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ కళ్లెం కరుణాకర్‌రెడ్డి

గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలి

- ప్రత్యేకాధికారి శ్యామ్ రావు రాథోడ్



నవతెలంగాణ-లక్ష్మణచాంద

గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో నడిపించేలా కృషి చేయాలని ప్రత్యేకాధికారి శ్యామ్ రావు రాథోడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామ్‌రావు రాథోడ్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. పన్ను వసూలులో 100 శాతం అధిగమించి అభివృద్ధిలో ప్రజలు అందరూ భాగస్వాములు అయ్యేలా చూడాలని తెలిపారు. నర్సరీలలో మొక్కల సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలు గురించి వివరించారు. వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించి, త్వరితగతిన కొనుగోళ్లు పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని వివరించారు. గ్రామాల్లో పరిశుభ్రత, స్వచ్ఛత గురించి ప్రత్యేక దృష్టి కేంద్రికరించాలని సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శేఖర్, ఎంపీఓ నసీరుద్దీన్, ఏపీఓ ప్రమీల, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన అంగన్‌వాడీలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ నూతన ఎమ్మెల్యే పాయల శంకర్‌ను తన నివాసంలో శుక్రవారం అంగన్‌వాడీ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ యూనియన్ అధ్యక్షురాలు రాధ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి అభినందించారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో పలు అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఉన్నారు.

ప్రముఖ పుణ్యక్షేత్రంగా శ్రీశిఖర్ కైలాష్ టెక్డి

నవతెలంగాణ-బోథ్

మండలంలోని నిగ్ని గ్రామ సమీపంలో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ శిఖర్ కైలాష్ టేక్డి ఆలయాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ వార్షికోత్సవంలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షులు మాజీ సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలని పూజలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీకృష్ణ హాస్పిటల్ డా.క్రాంతి కుమార్ అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలి

- డీఎల్ఎస్ఏ చైర్మెన్ ఎంవీ రమేష్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఈ నెల 30న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి ఎక్కువ రాజీ కేసులు వచ్చేలా చూడాలని దానిని విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్ ఎంవీ రమేష్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని కోర్టు హాల్‌లో పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30న లోక్‌అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. దీనికి ఎక్కువగా రాజీ కేసులు వచ్చేలా చూడాలన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడదగు క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, ప్రి లిటిగేషన్ కేసులు, బ్యాంకు, ఎలక్ట్రిసిటీ, భూతగాదా కేసులు, వివాహ, కుటుంబ తగాదాల కేసులు, మోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు, చిట్ ఫండ్, చెక్ బౌన్స్ కేసులు, ఇతర రాజీపడదగు కేసులను పరిష్కరించ బడునని అన్నారు. కక్షిదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జ్ యువరాజ్, డీఎస్పీలు వెంకటరమణ, సీఐ శ్రీనివాస్, నరేందర్ పాల్గొన్నారు.

జవాన్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-రెబ్బెన

మండలంలోని నంబాల గ్రామానికి చెందిన ఇంగు వెంకటేష్(32) వెస్ట్ బెంగాల్ సీఐఎస్ఎఫ్ జవాన్‌గా యూనిట్‌లో విధులు నిర్వహిస్తూ కొద్ది రోజుల కింద అకస్మాత్తుగా గుండె పోటుతో మరణించాడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. తన తోటి ఆదిలాబాద్ జిల్లా సీఐఎస్ఎఫ్ జవాన్‌లు తెలుసుకొని వారి గ్రూప్ ద్వారా ఇంగు వెంకటేష్ జవాన్ కుటుంబానికి తమవంతుగా రూ.17వేల 500 ఆర్థిక సాయం అందజేశారు. జవాన్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం కూడా సహకారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు కోరారు. ఇందులో జవాన్‌లు జర్పుల నరేష్, గోగర్ల బీమాశంకర్, మిత్రులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన పీఆర్టీయూ నాయకులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్



ఆసిఫాబాద్ నియోజకవర్గ నూతన ఎమ్మెల్యేగా గెలుపొందిన కోవ లక్ష్మిని పీఆర్టీయూ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలిపి, భవిష్యత్తులో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే కాలంలో జిల్లాలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, పాఠశాల మౌలిక వసతులు, ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, జిల్లా, రాష్ట్ర నాయకులు ఏటుకూరి శ్రీనివాసరావు, ఆడే ప్రకాష్, జాదవ్ గోవిందరావు, కొయ్యడ శ్రీనివాస్, సాంబశివరావు పాల్గొన్నారు.

నివేదికల తయారీలో అధికారులు బిజీ

నవతెలంగాణ-ఆసిఫాబాద్



రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి శాఖల వారీగా నివేదికలు అందించడానికి శాఖల అధికారులు బీజీగా కనిపిస్తున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యుత్‌కు సంబంధించి అక్రమాలు జరిగాయంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాటిపై విచారణ జరిపిస్తామని తెలపడం, ప్రతి శాఖకు సంబంధించి శ్వేతపత విడుదల చేస్తామని ప్రకటన చేయడంతో అధికారులు తమ శాఖలకు సంబంధించిన నివేదికలను ఉన్నతాధికారులకు పంపుతున్నట్లు తెలిసింది. ఇదే విషయంపై ఓ శాఖ ఉన్నతాధికారిని సంప్రదించగా ప్రభుత్వం కమిషనర్లను శాఖలకు సంబంధించి నివేదిక అడిగారని అందుకే జిల్లాల వారిగా నివేదికలు పంపెందుకు అన్ని సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

మాలీ సమాజానికి గర్వకారణం

- సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-కెరమెరి

ప్రగతి భవన్‌కు మహాత్మా జ్యోతిరావు పూలే ప్రగతి భవన్‌గా నామకరణం చేయడం మాలీ సమాజానికే గర్వకారణమని మాలీ సంఘం మండల అధ్యక్షుడు కావుడే తులసిరాం అన్నారు. శుక్రవారం మాలీ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మహిళల విద్యాభివృద్ధికి కోసం కృషి చేసిన జ్యోతిరావు పూలే పేరును ప్రగతి భవన్‌కు పెట్టడంతో యావత్తు మాలీ సమాజానికి గుర్తింపు వచ్చిందన్నారు. సీఎం నిర్ణయం పట్ల మాలీ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఆదే శ్యాంరావు, నారాయణ, కోట్రంగే తిరుపతి, కావుడే శ్యాంరావు, చందు, నాగోషే పోశెట్టి, రావుజీ పాల్గొన్నారు.

గ్యాస్ ఈ-కేవైసీ కోసం బారులు తీరిన మహిళలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

గ్యాస్ కనెక్షన్ కలిగిన వారు ఈ-కేవైసీ చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం పెట్టిన నిబంధనల మేరకు జిల్లా కేంద్రంలోని గ్యాస్ ఏజెన్సీ వద్ద రెండు రోజుల నుండి మహిళలు క్యూ కట్టారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వాలంటే ఈ కేవైసీ కావాలని, దాని కోసమే క్యూ కట్టినట్టు మహిళాలు వివరించారు. అయితే గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులను సంప్రదించగా డిసెంబర్ 31వ తేదీ లోపు గ్యాస్ కనెక్షన్ ఉన్న ప్రతి ఒక్కరూ ఈ-కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిబంధనలు విధించిందన్నారు. దానిలో భాగంగానే ఈ-కేవైసీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతానికి ఇచ్చిన గడువు డిసెంబర్ 31తో ముగియనుందని, ఒకవేళ ప్రభుత్వం గడు పెంచితే కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఏది ఏమైనా ప్రభుత్వం మారడంతో ఈ-కేవైసీ అయితేనే సిలిండర్ రూ.500 లకు వస్తుందని చాలామంది లబ్ధిదారుల్లో ఆలోచన ఉండడంతో మూడు రోజుల నుండి గ్యాస్ వినియోగదారులు పోటెత్తుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

కాగజ్‌నగర్-డబ్బా ప్రధాన రహదారిపై కడంబా సమీపంలో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడగా, ఒకరు స్వల్పంగా గాయపడి ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఈజ్ గాం ఎస్సై రామన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... బెజ్జూరు మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న తుకారం, ఇదే మండల కేంద్రంలోని ఉపాధిహామీ కార్యాలయం కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న విజయ్ ద్విచక్ర వాహనంపై కాగజ్‌నగర్ వైపు వస్తుండగా కడంబా సమీపంలో ద్విచక్రవాహనంపై ఎదురుగా చింతలమానెపల్లి మండలం డబ్బా గ్రామానికి చెందిన ఎ. రమేష్ మద్యం మత్తులో ఢీకొట్టారు. ఈ ఘటనలో తుకారం, విజయ్ తీవ్రంగా, రమేష్‌కు స్వల్పంగా గాయపడ్డారు. 108 అంబులెన్స్‌లో క్షతగాత్రులను కాగజ్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించడంతో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

వరిగడ్డి కుప్పలో వ్యక్తి దహనం



నవతెలంగాణ-దిలావర్‌పూర్

వరిగడ్డి కుప్పలకు నిప్పంటించాడానికి వెళ్లి ఆదే వరిగడ్డి కుప్పలో వ్యక్తి దహనం అయిన సంఘటన మండలంలోని కల్లూరులో శుక్రవారం చోటు చేసుకుంది. ఏఎస్సై మాన్‌సింగ్ తెలిపిన వివరాల ప్రకారం...కల్లూరు గ్రామానికి చెందిన మంతాల్కర్ దినేష్ ట్రాక్టర్‌పై డ్రైవర్‌గా కుంచపు నరేష్ పనిచేస్తున్నాడు. శనివారం ట్రాక్టర్‌తో దుక్కి దున్నడానికి బయలు వెళ్లిన కుంచపు నరేష్(26) చేనులో ఉన్న వరిగడ్డి కుప్పలకు నిప్పంటించాడు. అదే వరిగడ్డి కుప్పలో దగ్ధం అయ్యాడు. పొలానికి వెళ్లిన సదరు వ్యక్తి సాయంత్రానికి తిరిగి రాకపోవడంతో యజమాని ఫోన్ చేశాడు. ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఫోన్ ఎత్తకపోవడంతో అనుమానంతో యజమాని తన కుమారుడు రమేష్‌తో కలిసి పొలానికి వెళ్లి చూడగా ట్రాక్టర్‌కు కొద్ది దూరంలోనే వరిగడ్డి కుప్పల్లో డ్రైవర్ తగలబడి ఉన్నాడు. యజమాని వెంటనే అతని కుటుంబీకులకు సమాచారం అందించగా వరిగడ్డి కుప్పల్లో తగలబడి ఉన్న మృతదేహాన్ని చూసి కుటుంబీకులు బోరున విలపించారు. వరిగడ్డి కుప్పలకు మంటపెడుతూ గడ్డి కుప్పల్లో ఇరుక్కొని శ్వాస ఆడక బయటకు రాలేక దగ్ధమై మరణించాడా లేక ఇంకేమైనా ఇతర కారణం ఉంటుందా అనే కోణంలో కుటుంబీకులు అనుమానం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

విద్యుత్ సబ్‌స్టేషన్ నెలవారి మరమ్మతుల కారణంగా ఆదిలాబాద్ మండలంలోని బంగారిగూడ, పిప్పల్‌ధరి, అంకోలి సబ్ స్టేషన్ పరిదిలో ఉదయం 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పై సబ్ స్టేషన్ల పరిదిలోని వినియోగదారులందరు సహకరించాలని కోరారు.

శాసనసభలో తొలి అడుగు

- రాజకీయరంగ ప్రవేశం చేసిన ఆరేళ్ల తర్వాత...



పాల్వాయి హరీష్‌బాబు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

సిర్పూరు (టి) నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందిన డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు నేడు తొలిసారిగా రాష్ట్ర శాసనసభలో అడుగిడనున్నారు. బీజేపీ నుండి పోటీ చేసిన హరీష్‌బాబు సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి కోనేరు కోనప్ప మీద 3,044 ఓట్లు తేడాతో గెలుపొందిన విషయం తెల్సిందే. 44 ఏండ్ల వయస్సులో ఆయన శాసనసభకు ఎంపికయ్యారు. అమెరికాలో వైద్యవిద్యను అభ్యసించిన హరీష్‌బాబు 2017లో రాజకీయాల్లోకి ప్రవేశించారు. తల్లిదండ్రులు పాల్వాయి పురుషోత్తంరావు-రాజ్యలక్ష్మిలు ఇద్దరూ మాజీ ఎమ్మెల్యేలే కావడంతో వారి వారసత్వంగా ఆయన రాజకీయాల్లోకి వచ్చారు. మొదట స్వతంత్ర్యంగానే రాజకీయాల్లో కొనసాగారు. 2018 మే నెలలో నియోజకవర్గంలో 600 కిలో మీటర్ల పాదయాత్ర చేపట్టారు. బెజ్జూరు మండలం రెబ్బెన పంచాయతీ పరిధిలోని లుంబినీ నగర్ నుండి ప్రారంభించిన పాదయాత్ర 600 కిలో మీటర్లు కొనసాగింది. అదే ఏడాది ఆగష్టు నెలలో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2018, డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ నుండి పోటీ చేసి ఓడిపోయారు. 2021, ఫిబ్రవరిలో బీజేపీలో చేరారు. 2021, ఏప్రిల్ నెలలో పెంచికల్‌పేట్ మండలం కొండపల్లి పోడు రైతుల పక్షాన పోరాడి 40 రోజుల జైలు జీవితం అనుభవించారు. ఆయనపై గడిచిన ఆరేళ్ల కాలంలోనే 25 సివిల్ కేసులు, తొమ్మిది క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. 2022 లోనే ఆయన ప్రాణహిత ప్రాజెక్టు సాధన కోసం 75 కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టారు.

ప్రాథమిక విద్యాభ్యాసమంతా కాగజ్‌నగర్‌లోనే...

హరీష్‌బాబు ప్రాథమిక విద్యను కాగజ్‌నగర్‌లోనే అభ్యసించారు. స్థానిక ఫాతిమా కాన్వెంట్‌లో నర్సరీ నుండి పదో తరగతి వరకు చదివారు. గుంటూరులో వికాస్ జూనియర్ కళాశాలలో ఇంటర్, హైదరాబాద్‌లోని ఉస్మానియా మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్, చెన్నైలోని రామచంద్రయ్య విశ్వవిద్యాలయంలో ఎంఎస్ ఆర్థో విద్యను అభ్యసించారు. 2010-11లో అమెరికాలో ఫెలోషిప్ అనంతరం తిరిగి ఇండియాకు వచ్చి హైదరాబాద్ రెయిన్‌బో ఆస్పత్రిలో చిన్న పిల్లల ఎముకల వైద్య నిపుణులుగా చేరారు. 2017లో కాగజ్‌నగర్‌కు వచ్చి రాజకీయాల్లోకి ప్రవేశించారు.

పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్

నవతెలంగాణ-ఆసిఫాబాద్



మాట్లాడుతున్న బండారు రవికుమార్, పక్కన జిల్లా కార్యదర్శి రాజన్న, నాయకులు

జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువత ఉపాధి అవకాశాలు కల్పించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారి రవికుమార్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో అనేకమంది యువత పరిశ్రమలు లేక ఉపాధి దొరకక ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జిల్లాలో ఎస్సీ, బీసీ, మైనారిటీ శాఖల జిల్లా అధికారులు దీర్ఘకాలిక సెలవులో ఉండడంతో ఇతరులు బాధ్యతలు నిర్వహిస్తున్నారని, దీంతో సంక్షేమ పథకాలు సరిగ్గా అమలు కావడం లేదన్నారు. మెడికల్ కళాశాలలో పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించలేదన్నారు. ప్రస్తుత తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలన్నారు. వర్షానికి దెబ్బతిన్న పత్తిని కూడా సీసీఐ ధరకు కొనుగోలు చేసేలా ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. వాంకిడి మండలం చించోలి గ్రామంలో శాలివాహన సిమెంట్ ఫ్యాక్టరీ పేరుతో సుమారు 2009లో 200 ఎకరాలకుపైగా భూమి తీసుకుని నేటి వరకు ఎటువంటి కార్యకలాపాలు జరపలేదని, వెంటనే శాలివాహన సిమెంట్ ఫ్యాక్టరీ ప్రారంభించి వాంకిడి మండల యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ప్రచారంలో భాగంగా తాము అధికారంలోకి వస్తే అభివృద్ధి ఆసిఫాబాద్ నుండి ప్రారంభిస్తామని కాంగ్రెస్ నాయకులు చెప్పారని దీనిని నిజం చేస్తూ పరిశ్రమలు స్థాపించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) పార్టీ కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కార్యదర్శి కూశన రాజన్న, కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం దినకర్, కోట శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు దుర్గం రాజ్ కుమార్, గొడిసెల కార్తిక్, జాదవ్ రాజేందర్, ముంజం ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

అభ్యర్థి వెంటే ఓటు బ్యాంక్

- పార్టీలను పరిగణలోనికి తీసుకోని సిర్పూరు ఓటర్లు
- ఎన్నికల సరళిని పరిశీలిస్తే బహిర్గతం

నవతెలంగాణ-కాగజ్‌నగర్

సాధారణంగా అన్ని నియోజకవర్గాలలో ఒక్కో పార్టీకి ఒక్కో విధంగా ఓటు బ్యాంక్ ఉంటుందని అంటుంటారు. ఎన్నికలలో ఏ పార్టీ నుండి ఏ అభ్యర్థి పోటీలో ఉన్నా ఆ ఓ టు బ్యాంక్ ఖచ్చితంగా ఆ పార్టీకి పడుతుందని భావిస్తారు. కాని సిర్పూరు (టి) నియోజకవర్గంలో మాత్రం ఏ పార్టీకి ఎంత ఓటు బ్యాంక్ ఉందనేది మాత్రం చెప్పలేని పరిస్థితి ఉంది. ఎందుకంటే ఐదేళ్ల క్రితం జరిగిన ఎన్నికలలో కొన్ని పార్టీలకు వచ్చిన ఓట్లతో పోలిస్తే ప్రస్తుతం వచ్చిన ఓట్ల సంఖ్య నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉండడమే. సిర్పూరు (టి) నియోజకవర్గంలో ఈ సారి ప్రధానంగా నాలుగు పార్టీల మధ్య పోటీ ఉంటుందని భావించారు. తీరా చూస్తే అది త్రిముఖ పోటీగానే మిగిలిపోయింది. బీఆర్ఎస్ నుండి కోనేరు కోనప్ప, బీఎస్పీ నుండి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బీజేపీ నుండి పాల్వాయి హరీష్‌బాబు, కాంగ్రెస్ నుండి రావి శ్రీనివాస్‌లు పోటీ పడ్డారు. ఎన్నికల ఫలితాలను చూస్తే ఈ పోటీ కేవలం కోనప్ప, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, హరీష్‌బాబుల మధ్యే సాగిందని చెప్పవచ్చు. కాంగ్రెస్ అభ్యర్థి రావి శ్రీనివాస్ 8,358 ఓట్లకే పరిమితమయ్యారు. 2018 ఎన్నికలలో ఇదే కాంగ్రెస్ నుండి పోటీ చేసిన పాల్వాయి హరీష్ బాబుకు 58,813 ఓట్లు వచ్చిన విషయం తెల్సిందే. అదే విధంగా గత ఎన్నికలలో బీఎస్పీకి 5,377 ఓట్లు రాగా, ఇపుడు అదే బీఎస్పీకి 43,589 ఓట్లు వచ్చాయి. గత ఎన్నికలలో బీఎస్పీ నుండి రావి శ్రీనివాస్ పోటీ చేయగా, ఇపుడు అదే బీఎస్పీ నుండి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోటీ చేశారు. గత ఎన్నికలలో బీజేపీకి 6,258 ఓట్లు రాగా, ప్రస్తుతం బీజేపీకి 63,043 ఓట్లు వచ్చాయి. గత ఎన్నికలలో బీజేపీ నుండి డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ పోటీ చేయగా, ప్రస్తుతం పాల్వాయి హరీష్‌బాబు బీజేపీ నుండి పోటీ చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుని హోదాలో ఉన్న డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ఈ సారి పోటీలో లేకుండా హరీష్‌బాబు గెలుపుకు కృషి చేశారు.

గత ఎన్నికలకు, ప్రస్తుత ఎన్నికలకు పార్టీల వారీగా వచ్చిన ఓట్ల వివరాలు

సం.	కాంగ్రెస్	బీజేపీ	బిఎస్‌పీ	బీఆర్ఎస్
2018	58,813	6,258	5,377	82,957
2023	8,358	63,043	43,589	60,000

జెడ్పీ చైర్‌పర్సన్ పదవికి కోవ లక్ష్మీ రాజీనామా



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆసిఫాబాద్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మి ఇప్పటి వరకు తను కొనసాగిన జెడ్పీ చైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేశారు. శుక్రవారం తన రాజీనామా పత్రాన్ని జిల్లా కలెక్టర్ బోర్కడ హేమంత్‌కు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జెడ్పీ చైర్‌పర్సన్‌గా తన విధులు సక్రమంగా నిర్వర్తించానని తెలిపారు. ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటి నుండి జెడ్పీ వైస్ చైర్మెన్ కోనేరు కృష్ణ .ఎడ్పీ చైర్మెన్‌గా వ్యవహరించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీలు సంతోష్, అజయ్ కుమార్, చంద్రశేఖర్, సరిత, శ్రీదేవి,కో ఆప్షన్ సభ్యుడు అబు తాలిబ్, ఎంపీపీలు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు

బావపై బావమర్ది దాడి..బావ మృతి

నవతెలంగాణ - బెజ్జూరు

తాగిన మైకంలో బావపై బావమర్ది రాయితో దాడిచేసిన సంఘటన మండలంలోని చిన్న సిద్ధాపూర్ గ్రామంలో గురువారం రాత్రి జరిగింది. ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చిన్న సిద్ధాపూర్ గ్రామానికి చెందిన ఆదే పురుషోత్తం(48)ను స్వయాన బామర్ది అదే గ్రామానికి చెందిన టాకిరె వసంత్ తాగిన మైకంలో బండ రాయితో తల వెనుక భాగంలో కొట్టడంతో మృతి చెందినట్టు పేర్కొన్నారు. శవపంచనామ నిర్వహించి, సిర్పూర్(టి) ప్రభుత్వ ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్టు తెలిపారు. మృతుడికి ఒక కుమారుడు శ్రీనివాస్, కుమార్తె ఉమావతి ఉన్నారు. మృతుని భార్య శంకర్‌బాయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వసంత్‌పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.



మత ప్రచారం చేస్తున్నారని ఇంటిపై దాడి

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

మండలంలోని రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ గ్రామంలో గురువారం రాత్రి ఓ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి తన నూతన గృహప్రవేశ వేడుకల్లో ఉండగా మతప్రచారం చేస్తున్నారనే కారణంతో మరో సామాజిక వర్గానికి చెందిన పలువురు యువకులు దాడిచేశారు. ఫ్లెక్సీలు ధ్వంసం చేసినట్టు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు రూరల్ ఎస్సై సోనియా తెలిపారు. దాడికి పాల్పడిన ముగ్గురు యువకులపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై పేర్కొన్నారు. తమ సామాజిక వర్గాన్ని కించపర్చే విధంగా దుర్భాషలాడినట్టు పేర్కొంటు ప్రత్యర్థి సామాజిక వర్గీయులు శుక్రవారం ఫిర్యాదు చేయగా, విచారణ చేపడుతునట్టు ఎస్సై తెలిపారు.

దీపం శాపంగా మారింది

- పత్తి అమ్మిన రూ. 20 వేలు నగదు దగ్ధం



నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండలంలోని బాబా సాగర్ గ్రామంలో వెలుగు కోసం పెట్టిన దీపం వారి పట్ల శాపంగా మారింది. ప్రమాదవశాత్తు నిప్పంటుకోని ఇళ్లు కాలిపోయింది. పత్తి తీసుకువచ్చిన రూ. 20వేలు కూడా అందులో కాలిపోవడంతో ఆ రైతు రోదించిన తీరు కంటతడి పెట్టింది. వివరాల్లోకి వెళ్తే... బాబాసాగర్ గ్రామానికి చెందిన కార్ నిలేష్ గురువారం రాత్రి వెలుగు కోసం టీవీ టెబుల్‌పై దీపం పెట్టారు. పక్కనే బట్టలుండడంతో దీపం కిందపడి నిప్పంకొని ఇళ్లు దగ్దం అయింది. పత్తి అమ్మి తీసుకువచ్చిన రూ.20వేలు టెబుల్ డెస్కులో ఉండడంతో అవి కూడా కాలిపోయాయి. బట్టలు, విలువైన పత్రాలు, ఆధార్, రేషన్ కార్డ్ కాలిపోవడంతో బాధితులు కన్నీరు మున్నీరయ్యారు. ప్రభుత్వం నుంచి సాయం అందించాలని బాధితులు వేడుకున్నారు.

బాధితులకు ఆర్థిక సాయం అందజేత...

బాదిత కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ కుమారుడు, వార్డు సభ్యుడు కత్తెర్ల భీమేష్, చింతలమానేపల్లి బీఎస్పీ మండల ఇన్‌చార్జి జాడి తిరుపతి, బీజేపీ నాయకులు గొడిసెల మహేందర్ గౌడ్, అడపా శ్రీనివాస్, సత్పుతె రాకేష్, నాగపూరి బాలు, వెంకటేష్ పరామర్శించారు. కుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యావసరాలు, ఆర్థిక సాయం అందచేశారు.

సంత్ శిరోమణి జగన్నాథ్ మహారాజ్ ఆదర్శప్రాయుడు



నవతెలంగాణ ఆసిఫాబాద్

సంత్ శిరోమణి శ్రీ సంతాజి జగన్నాడే మహారాజ్ జయంతి ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయుడని మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. జిల్లా కేంద్రంలోని దస్నాపూర్ లో సంత్ శిరోమణి శీ సంతాజీ జగన్నాడే మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొని చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహారాజ్ అందరికి ఆదర్శప్రాయుడన్నారు. మహారాజ్ చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని, సమాజంలో హెచ్చుతగ్గులు తగ్గాలని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిగేల మల్లికార్జున్, గాండ్లతెలికుల సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు హిప్రే సందీప్, వాంకిడి సర్పంచ్ బండే తుకారాం, మాలి సంఘము నాయకులు శంకర్ పటేల్, బాబురావు, మాజీ మార్కెట్ చైర్మన్ పార్టీ మండల అధ్యక్షులు గంధం శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ చిలువేరి వెంకన్న, టౌన్ ప్రసిడెంట్ అహ్మద్, నిషార్, గోపాల్ నాయక్, జీవన్, నాయకులు శంకర్ పటేల్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేంగ్రే ఆకాష్, మండల అధ్యక్షులు సెండే మురళీ కష్ణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు మేంగ్రే సంతోష్, బాబాపూర్ అధ్యక్షులు ఆనంద్ రావు, రవీందర్, ప్రణయ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-రెబ్బెన

ఆసిఫాబాద్ నియోజకవర్గ నూతన ఎమ్మెల్యేగా ఎన్నికైన కోవ లక్ష్మిని రెబ్బెన మండలం ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే కోవ లక్ష్మి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వేముర్ల సంతోష్, ప్యాక్స్ చైర్మెన్ కార్నాదం సంజీవ్‌కుమార్, ప్యాక్స్ వైస్ చైర్మెన్ రంగు మహేష్‌గౌడ్, మడ్డి శ్రీనివాస్‌గౌడ్, వైస్ ఎంపీపీ గజ్జెల సత్యనారాయణ, వోల్బోజు వెంకటేశం చారి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పురుగులమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండల కేంద్రంలోని చౌదరి శివాజీ(45) పురుగుల మందు తాగి మృతి చెందినట్టు ఎస్సై యాదవ్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం, మతిస్థిమితం కోల్పోయి శనివారం ఇంట్లో ఉన్న పురుగులమందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు కాగజ్‌నగర్ ప్రయివేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ శుక్రవారం మరణించాడు. మృతుని కుమారుడు రాహుల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

నవతెలంగాణ
నవతరం తెలుగు దినపత్రిక
మంచిర్యాల
శనివారం | డిసెంబర్ 09, 2023 | www.navatelangana.com

13న భీం విగ్రహావిష్కరణ కరపత్రాల విడుదల

నవతెలంగాణ-కాసిపేట



మండలంలోని రొట్టెపల్లి గ్రామ పంచాయతీలోని చిక్రంగూడ గ్రామంలో 13న నిర్వహించే కుమురం భీం విగ్రహావిష్కరణ కర పత్రాలను శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెంద్రం కవిత, తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి ఆడె జంగు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెంద్రం హన్మంతు, విద్యార్థి సంఘం అధ్యక్షులు వెడ్మ కిషన్, సిడాం గణపతి, కుర్సెంగ తిరుపతి, పెంద్రం ప్రభాకర్, రాయి సిడాం రమేష్, మధుకర్, చిక్రం రాందాస్, పెంద్రం జగన్, కొడప అనిల్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలకు అభినందల వెల్లువ

నవతెలంగాణ-కాసిపేట



కాంగ్రెస్ బెల్లంపల్లి, చెన్నూర్ ఎమ్మెల్యేలకు ఆ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు. శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్‌లను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వారికి శాలువ కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రౌతు సత్తయ్య, మాజీ సింగిల్ విండో ఛైర్మెన్ పూస్కూరి వంశీ కృష్ణ రావు, మండల నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికలు ముగిసినా తొలగని ముసుగు

నవతెలంగాణ-లక్షెట్టిపేట



అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో విగ్రహాలకు అధికారులు ముగుసులు వేశారు. ఎన్నికలు ముగిసిన ఇంకా ముసుగులు తొలగించకపోవడం అధికారులు నిర్లక్ష్యనికి అద్దం పడుతోంది. రాష్ట్రంలో ఎన్నికలు ముగిసి ఎన్నికల కోడ్ తీసివేసిన కూడా విగ్రహాలకు వేసిన ముసుగు తొలగించడం లేదంటున్నారు. లక్షెట్టిపేట పట్టణంలోని కరీంనగర్ చౌరస్తాలోని ఎన్టీఆర్ విగ్రహానికి వేసిన ముసుగు తొలగించలేదు. సంబందిత అధికారులు స్పందించి వెంటనే విగ్రహానికి వేసిన ముసుగు తొలగించాలని డిమాండ్ చేశారు.

వైల్డ్‌లైఫ్‌పై అటవీశాఖ అధికారులకు అవగాహన



నవతెలంగాణ-జన్నారం

హైదరాబాద్ దూలపల్లి అకాడమీ నుంచి 40 మంది సెక్షన్ అధికారులు జన్నారంలోని కవ్వాల్ అటవీ ప్రాంతంలో క్షేత్ర స్థాయి పర్యటనకు వచ్చారు. శుక్రవారం అసిస్టెంట్ డైరెక్టర్ రామ్మోహన్ ఆదేశం మేరకు ఫోటోగ్రాఫర్ లింగంపల్లి కృష్ణ వారికి అటవీ ప్రాధాన్యత, పక్షులు, వన్య ప్రాణుల గురించి తెలియజేశారు. కవ్వాల్ టైగర్ జోన్ అటవిలో ఉండే వైల్డ్‌లైఫ్ అవశ్యకతపై ఆయన కల్పకుంట అటవీ ప్రాంతంలో అవగాహన కల్పించారు. వైల్డ్ లైఫ్‌లో రాణిస్తు పక్షులు, అటవీ ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న లింగంపల్లి కృష్ణను సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో కల్పకుంట రేంజ్ ఆఫీసర్ ప్రకాష్, సిబ్బంది ప్రసాద్ పాల్గొన్నారు.

ఎంజేపీ విద్యార్థికి గోల్డ్ మెడల్



నవతెలంగాణ-హాజీపూర్

హన్మకొండ జేఎన్ఎస్ స్టేడియంలో గురువారం జరిగిన ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో హాజీపూర్ మండలం గుడిపేట మహాత్మ జ్యోతిబా పూలే(ఎంజేపీ) పాఠశాల 9వ తరగతి విద్యార్థి జే. దీపక్ అండర్ -17 బాలుర విభాగం 3000 మీటర్స్‌లో ప్రతిభ కనబరచి బంగారు పతకం సాధించి జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. పతకం సాధించిన విద్యార్థి, శిక్షణ ఇచ్చిన వ్యాయమ ఉపాధ్యాయుడు కొట్టె దేవేందర్‌ని ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీధం, పాఠశాల అసిస్టెంట్ ప్రిన్సిపాల్ రోనాల్డ్ కిరణ్, డైప్యూటీ వార్డెన్ సందీప్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

ఆదిలాబాద్ కలెక్టర్‌ను కలిసిన జెడ్పీటీసీ



నవతెలంగాణ-తలమడుగు

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా శుక్రవారం కలెక్టర్ రాహుల్ రాజ్‌ను జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని పలు సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. కొత్త పనుల కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించాలని వారు కోరారు. అనంతరం నాయకులు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్, మాజీ జెడ్పీటీసీ బాబాన్న, మాజీ సింగిల్ విండో ఛైర్మెన్ ప్రకాష్ రావు, వెంకన్న యాదవ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు రఫీక్, రాంరెడ్డి, విలాస్ యాదవ్, పోషెట్టి, తిరుపతి పాల్గొన్నారు.

దివ్యాంగుల సాధికారత అవార్డుల కొరకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-నస్పూర్

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అందించే రాష్ట్ర దివ్యాంగుల సాధికారత అవార్డులకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్టు స్త్రీ, శిశ, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారి కె. చిన్నయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దివ్యాంగులు, దివ్యాంగుల కోసం పని చేస్తున్న సంస్థలు 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఉత్తమ ఉద్యోగి, ఉత్తమ స్వయం ఉద్యోగి, ఉత్తమ వ్యక్తిగత సామాజిక కార్యకర్త, ఉత్తమ క్రీడాకారుడు, ఉత్తమ దివ్యాంగ సాంస్కృతిక కార్యక్రమం, ఉత్తమ సంస్థ, ఉత్తమ యజమాని, ఉత్తమ శాఖ విభాగాలలో స్త్రీ, పురుషులకు వేరువేరుగా అవార్డులు ఉంటాయని తెలిపారు. అర్హులైన దివ్యాంగులు డబ్ల్యూడీఎస్సీ.తెలంగాణ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 14న జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా స్థాయిలో దివ్యాంగులకు ఆటల పోటీలు ఉంటాయన్నారు.

నియంత పాలన ముగిసింది.. ప్రజాపాలన వచ్చింది

- ఎమ్మెల్యే గడ్డం వినోద్



మందమర్రిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే గడ్డం వినోద్

నవతెలంగాణ-మందమర్రి

తెలంగాణలో నియంత పాలన ముగిసి కాంగ్రెస్ ప్రజా పాలన వచ్చిందని ఎమ్మెల్యే గడ్డం వివేక్ అన్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన తరువాత శుక్రవారం మందమర్రి పట్టణానికి మొదటిసారి వచ్చారు. ముందుగా శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేదపండితుల ఆశీర్వాచనలు తీసుకున్నారు. అక్కడి నుండి మార్కెట్ ప్రాంతంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు ఇంటి వద్ద పార్టీ శ్రేణులతో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్క కార్యకర్త, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డి తొలి రోజే ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల ఫైల్‌పై మొదటి సంతకం చేశారని గుర్తుచేశారు. సింగరేణిలో కాంట్రాక్టు ప్రాతిపదికన ఎక్కువ శాతం స్థానికేతరులు పనులు చేస్తున్నట్టు తన దృష్టికి వచ్చిందన్నారు. ఇక నుండి స్థానికులకే ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు చేపడతామని వివరించారు. సింగరేణిలో పదవి విరమణ పొందిన కార్మికులకు సకాలంలో బకాయిలు రావడం లేదని స్థానిక ఐఎన్టీయూసీ నాయకులు తమకు తెలిపారని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి రిటైర్డ్ కార్మికులకు సకాలంలో డబ్బులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. సింగరేణి సీఎస్ఆర్, డీఎంఎఫ్టీ నిధులను కేసీఆర్ ప్రభుత్వం ఇతర జిల్లాలకు మళ్లించిందని, వాటిని కేవలం సింగరేణి ప్రాంతంలోనే ఉపయోగించుకునేలా చూస్తానని తెలిపారు. నిన్న మొన్నటి వరకు కేసీఆర్ నిరంకుశ ప్రభుత్వం వల్ల చాలా మంది ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం వల్ల రాష్ట్ర ప్రజలందరికీ స్వేచ్ఛ వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు బండి సదానందం, సీనియర్ నాయకులు దుర్గం నరేష్, పైడిమల్ల నర్సింగ్, పాషా పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్ : చెన్నూరు ఎమ్మెల్యేగా గెలుపొందిన గడ్డం వివేక్ వెంకటస్వామి శుక్రవారం పట్టణంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పర్యటనలో భాగంగా మొదటిసారి పట్టణానికి వచ్చిన ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించి తన గెలుపు కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మందమర్రి సీఐ మహేందర్ రెడ్డి, ఎస్సై రాజశేఖర్ పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

నూతన భూగర్భ గనులు ఏఐటీయూసీతోనే సాధ్యం



గేట్ మింగ్‌లో మాట్లాడుతున్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటి కార్యదర్శి వీరయ్య

నవతెలంగాణ-నస్పూర్

సింగరేణిలో నూతన భూగర్భగనులు రావాలంటే ఏఐటీయూసీని ఆదరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే వీరభద్రయ్య అన్నారు. శుక్రవారం ఆర్కే న్యూటెక్ గనిపై ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సింగరేణి సంస్థలో జరుగుతున్న గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల త్యాగాలతో పుట్టిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ దశాబ్దాలుగా కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. వారు అనుభవిస్తున్న ప్రధాన హక్కులను ఏఐటీయూసీ నాయకత్వంలో సాధించామని గుర్తు చేశారు. గత గుర్తింపు సంఘం వైఫల్యం వల్ల సింగరేణి మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. భవిష్యత్తులో సింగరేణి సంస్థ పరిరక్షించాలంటే ఏఐటీయూసీతోనే సాధ్యమన్నారు. సర్కారు యాజమాన్య అనుకూల సంఘాలను గెలిపిస్తే సింగరేణి సంస్థ మనుగడకే ముప్పని, రాబోయే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఆదరించి నూతన హక్కులు సాధించడంలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎస్ మల్లేష్, ఏ.సంపత్, ఏరియా కార్యదర్శి మారపెల్లి సారయ్య, ఫిట్ కార్యదర్శి ఆకుల లక్ష్మణ్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, గజ్జి రమేష్, రాజయ్య పాల్గొన్నారు.

ఐఎన్టీయూసీలో చేరిన సింగరేణి కార్మికులు

నవతెలంగాణ-నస్పూర్



వర్క్‌షాపులో మాట్లాడుతున్న ఐఎన్టీయూసీ జాతీయ కార్యదర్శి జనక్ ప్రసాద్

శ్రీరాంపూర్ ఏరియా వర్క్‌షాప్ కార్మికులు ఐఎన్టీయూసీ జాతీయ కార్యదర్శి, వేజ్ బోర్డు సభ్యులు జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీలో చేరారు. శుక్రవారం ఏరియా ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్‌రావు అధ్యక్షతన వర్క్‌షాప్‌లో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. అనేక త్యాగాలు, పోరాటాలు చేసిన చరిత్ర సింగరేణి కార్మికులదని, అలాంటి సింగరేణిలో రాజకీయ జోక్యంతో అవినీతి పెరిగిపోయిందని, కేసీఆర్ జేబు సంస్థగా సింగరేణిని వాడుకున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి బొగ్గు, విద్యుత్ బకాయిలు రూ.30వేల కోట్లు రావాల్సి ఉందని, అవసరమయ్యే టూల్స్, పనిముట్లు కొనుగోళ్లకు ప్రతి సంవత్సరం రూ.10వేల కోట్ల లావాదేవీలు ఉంటాయని, అందులో కూడా అక్రమాలు జరిగాయన్నారు. ప్రభుత్వ అండదండలతో అవినీతికి పాల్పడిన టీబీజీకేఎస్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుస్తామన్నారు. కొత్త బొగ్గు గనుల ఏర్పాటు, డబుల్ బెడ్ రూమ్, క్వార్టర్ల నిర్మాణం, సొంతింటి నిర్మాణానికి 250 గజాల ఇంటి స్థలంతో పాటు రూ. 20 లక్షలు వడ్డీ లేని రుణం, పెర్క్స్‌పై ఇన్కాంటాక్స్ మాఫీ, అన్ని వర్గాల కార్మికులు, ఉద్యోగుల సమస్యలు హక్కుల పరిరక్షణకు ఐఎన్టీయూసీగా బాధ్యతయుతంగా వ్యవహరిస్తామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైందని సింగరేణిలో కూడా ఐఎన్టీయూసీ గుర్తింపు సంఘంగా ఉంటే కార్మిక హక్కుల పరిరక్షణ సులువవుతుందన్నారు. ఏఐటీయూసీ కార్మికులను మభ్యపెట్టి గెలవాలని చూస్తుందని, ఆ సంఘం గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం దగ్గరకే రావాల్సి ఉంటుందన్నారు. 27న జరగే ఎన్నికల్లో గడియారం గుర్తుపై ఓటేసి ఐఎన్టీయూసీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ సమితి సభ్యులు భీమ్ రావు, కేంద్ర ఉపాధ్యక్షులు కలవేణ శ్యామ్, తిరుపతి రాజు, డిప్యూటి జనరల్ సెక్రెటరీలు గరిగే స్వామి, తిరుపతి రెడ్డి, కేంద్ర కార్యదర్శులు సమ్మ రాజయ్య, రాఘవ రెడ్డి, జైపాల్ రెడ్డి, శీలం చిన్నయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి భీమ్.రవి, జిల్లా ఉపాధ్యక్షులు జె.నర్సింగ్ పాల్గొన్నారు.

లైంగిక వేధింపుల చట్టంపై అవగాహనా సదస్సు



మాట్లాడుతున్న ఇన్‌చార్జి జీఎం రాజేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ-మందమర్రి

పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నివారణ చట్టం-2023పై శుక్రవారం మందమర్రి ఏరియా జీఎం కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథులుగా ఇన్‌చార్జి జీఎం రాజేశ్వర్ రెడ్డి, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పని ప్రదేశాలలో లైంగిక వేధింపులకు గురైతే సంబంధిత ఇంటర్నల్ కమిటీ సభ్యులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. సమస్యల పరిష్కారం కోసం కమిటీని నిర్ణయించామన్నారు. మహిళ ఉద్యోగులు ఆందోళన చెందకుండా సంతోషకరమైన వాతావరణంలో పనులను చేసుకుంటూ సంస్థ అభివృద్ధికి పాటుపడాలన్నారు. అనంతరం కమిటీ సభ్యులు మహిళా ఉద్యోగులకు పని ప్రదేశంలో లైగింక వేధిపులపై చట్టం2023పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీవై పీఎం మైత్రేయ బంధు, ఇంటర్నల్ కమిటీ సభ్యులు డీవైసీఎంఓ ఉష, ఎస్టేట్ ఆఫీసర్ కుమారస్వామి, సింగరేణి హై స్కూల్ ఉపాధ్యాయురాలు అనుపమ, ఆఫీస్ సూపరింటెండెంట్ అనంతలక్ష్మి, జీఎం కార్యాలయ మహిళ ఉద్యోగులు పాల్గొన్నారు.



పాల్గొన్న మందమర్రి ఏరియా ఉద్యోగులు, మహిళలు

నేటి నుంచి మహిళలకు ఉచిత ప్రయాణం

- మహిళా కాంగ్రెస్ నాయకుల సంబరాలు



నవతెలంగాణ-లక్షెట్టిపేట

కాంగ్రెస్ గ్యారంటిలో ఒక్కటైన ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం శనివారం నుంచి అమల్లోకి రావడం పట్ల మహిళా కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. శుక్రవారం పట్టణంలో మహిళా నాయకులు సంబరాలు జరుపుకుంటు సీఎం రేవంత్ రెడ్డి ధన్యవాదలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం మహిళలకు కానుకగా ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించిందన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా అన్ని పల్లెవెలుగు, మిని పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు. మహిళలు ఆధార్ కార్డు కాని ఏ ఇతర గుర్తింపు కార్డు చూపించి ప్రయాణం చేయవచ్చనీ తెలిపారు. రాష్ట్రంలోని ఎక్కడ నుండి ఎక్కడికైన అపరిమితంగా ప్రయాణం చేయవచ్చాని పేర్కొన్నారు. మహిళలు ఈ ఆవకాశం వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చుక్క సునీత, గోపతి మల్లవ్వ, రౌతు సరిత, రౌతు మంగ, తిరుమల, స్వప్న, పద్మ, సంగీత పాల్గొన్నారు

మండల అభివృద్ధికి పీఎస్సార్ ప్రత్యేక ప్రణాళిక



నవతెలంగాణ-హాజీపూర్

మండల అభివృద్ధికి పీఎస్సార్(ప్రేమ్‌సాగర్‌రావు) ప్రత్యేక ప్రణాళికతో ముందకు సాగుతారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తోట రవి తెలిపారు. ఆయన గెలుపుకు కృషి చేసిన మండల ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ నాయకుడు పుస్కూరి శ్రీనివాస్ రావుతో కలిసి మాట్లాడారు. మండలంలో 8 వేల మెజారిటీ ఇచ్చిన ప్రజలను ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారని తెలిపారు. మండల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించి ప్రజల ఏండ్ల కాలంగా తీరని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. శ్రీనివాస్ రావుపై ఆరోపణలు చేసిన బీఆర్ఎస్ నాయకులు భూ కబ్జాలు, అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఓటమిని జీర్ణించుకోలేక అనవసర ఆరోపణలు చేస్తున్నారన్నారు. తమ నిజాయితీ ఎన్నికల్లో ప్రజలు నిరూపించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ డేగ బాపు, పీఏసీఎస్ వైస్ ఛైర్మెన్ శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు జితేందర్ రావు, శ్రీశైలం గౌడ్, బొడ్డు శంకర్, సతీష్ రావు, ఓ.శ్రీనివాస్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యనందించడమే గురుకులాల లక్ష్యం



నవతెలంగాణ-తాండూర్

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించడమే లక్ష్యంగా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలు పనిచేస్తున్నాయని సంక్షేమ గురుకులాల డిప్యూటీ కార్యదర్శి డాక్టర్ డి వెంకటలక్ష్మి అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి (సీఓఈ)లో ఆదిలాబాద్ రీజియన్‌కు సంబంధించిన 17 గురుకులాల విద్యార్థుల ప్రగతిపై సమీక్షించారు. రీజియన్ పరిధిలోని గురుకులాల్లో 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్ష ఫలితాలు యూనిట్ టెస్ట్‌లలో వచ్చిన మార్కులపై సమీక్షించారు. డిప్యూటీ కార్యదర్శి వెంకట్ లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలని సూచించారు. 100 శాతం ఫలితాలు రాబట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల సమన్వయ అధికారులు సంగనభట్ల శ్రీనివాస్, పోలోజు బాలరాజు, రామల బాల భాస్కర్, ప్రిన్సిపళ్లు సైదులు, స్వర్ణలత, ప్రేమరాణి, కుమ్మరి మోహన్, వినోద్, ఊటూరి సంతోష్, శ్రీనాథ్, సంధ్యారాణి, సంగీత, పచ్చల జ్యోతి, సరిత, రమేష్ బాబు, స్వరూప, విషయ నిపుణులు కోటిచింతల మహేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-కాసిపేట

మండలంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ స్వర్ణలత తెలిపారు. మండలంలోని కొండాపూర్ 33/11 కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మతులు చేస్తున్నందున ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గుర్తించి సహకరించాలని కోరారు.

నవతెలంగాణ
5
పెద్దపల్లి
శనివారం | డిసెంబర్ 9, 2023 | www.navatelangana.com

ఎస్‌జీఎఫ్ బ్యాడ్మింటన్‌లో విద్యార్థుల ప్రతిభ



గోదావరిఖని, నవతెలంగాణ
స్కూల్ గేమ్ ఫెడరేషన్ బ్యాడ్మింటన్ పెద్దపల్లి జిల్లా స్థాయి పోటీల్లో రామగుండం విద్యార్థులు పథకాలు సాధించారు. శుక్రవారం మంథని ఇండోర్ స్టేడియంలో ఈ పోటీలలో అండర్ 17 విభాగంలో రామగుండం విద్యార్థులు పల్లె సుష్మ, వొడ్డేపల్లి సుశాంత్, భార్గవ్ ప్రథమ స్థానాల్లో నిలిచి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులను స్కూల్ గేమ్ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా సెక్రెటరీ కే. శ్రీనివాస్, పీఈటీ విజయ్, కరాటే మాస్టర్ వొడ్డేపల్లి సురేష్ అభినందించారు.

విద్యార్థులకు సన్మానం



విద్యార్థులను సన్మానించిన సర్పంచ్ పిట్టల సరిత రవికుమార్

నవతెలంగాణ-ఓదెల
ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లి గ్రామంలో శుక్రవారం రోజున సర్పంచ్ పిట్టల సరిత రవికుమార్ విద్యార్థులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ యాదగిరి అరవింద్ ఎంబీబీఎస్‌లో సీట్ సాధించినందుకు, పోస్టల్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం సంపాదించిన ఆది,అజయ్‌లు తోటి వారికి గ్రామంలో ఆదర్శంగా నిలిచినందుకు శాలువాతో సన్మానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి చంద్రశేఖర్, ఉపసర్పంచ్ వేల్పుల సరోజన ఐలయ్య, వార్డు సభ్యులు యాదగిరి స్వామి, వేల్పుల కుమారస్వామి,రంజిత్, కందుల అశోక్‌లు పాల్గొన్నారు.

విద్యార్థుల హాజరు, ప్రగతిపై ప్రత్యేక దృష్టి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

నవతెలంగాణ- పెద్దపల్లి
విద్యార్థుల హాజరు, ప్రగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లాలో ఎంపిక చేసిన ఐదు పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఐదు ముఖ్యమైన అంశాలపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల హాజరు శాతం పెంచాలని, పేరెంట్స్ టీచర్ సమావేశం ఏర్పాటు చేసి చర్చించి సమస్యలను పరిష్కరించాలని, ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలకు సంబంధించిన లెస్సన్ ప్లాన్, టి.ఎల్.ఎం. తయారు చేసుకుని లెర్నింగ్ అవుట్ కమ్స్ రాబట్టాలని, ఉపాధ్యాయులు తరగతి గదిలో విద్యార్థులచే చేయిస్తున్న కృత్యాలను వాట్సాప్ గ్రూపుల ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు పంపించాలని, తల్లిదండ్రులతో ఏర్పాటు చేసే సమావేశంలో విద్యార్థుల ద్వారా ప్రదర్శనలు ఇచ్చే విధంగా చూడాలని, దీని ఫలితంగా పాఠశాలలో జరిగే బోధన, అభ్యాసాలపై నమ్మకం కలుగుతుందని సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్. పిఎంషేక్, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు

డిసెంబర్ 10లోగా రాష్ట్రీయ దివ్యాంగుల సాధికారత

అవార్డు కొరకు దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్

నవ తెలంగాణ -పెద్దపల్లి
జిల్లాలోని వివిధ రంగాలలో విశిష్ట ప్రతిభ కనబరిచిన దివ్యాంగులు, దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేసిన వ్యక్తులు, సంస్థలు రాష్ట్రీయ దివ్యాంగుల సాధికారత అవార్డు -2023 కొరకు ఈనెల 10లోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హులైన దివ్యాంగ వ్యక్తులు, దివ్యాంగుల కోసం పనిచేసే సంస్థలు ఆన్లైన్ **wdsc.telangana.gov.in**ద్వారా దరఖాస్తులు సమర్పించాలని, రాష్ట్రస్థాయిలో ఎంపికైన వారికి అవార్డును అందించడం జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాలకు 9440852495 ఫోన్ నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో కోరారు.

మావోయిస్టు దళసభ్యుడి అరెస్టు

- నిషేధిత సికాస కార్యకాలపాల విస్తరణకు వచ్చి చిక్కిన సభ్యుడు
- వివరాలు వెల్లడించిన రామగుండం సీపీ



మాట్లాడుతున్న సీపీ రెమా రాజేశ్వరి

నవతెలంగాణ, గోదావరిఖని:
కోల్‌బెల్ట్ ప్రాంతంలో నిషేధిత సంఘం సింగరేణి కార్మిక సమాఖ్య (సికాస) కార్యకలాపాలను విస్తరించేందుకు గోదావరిఖని వచ్చిన సీపీఐ (మావోయిస్ట్)కు చెందిన దళసభ్యుడిని గురువారం రాత్రి గోదావరిఖని పోలీసులు అరెస్టు చేశారు. రామగుండం పోలీస్ కమిషనర్ రెమారాజేశ్వరి వివరాల మేరకు.. గోదావరిఖనిలోని సింగరేణి ఆర్‌జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయ జంక్షన్ వద్ద గురువారం రాత్రి 1 గంట ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు గుర్తు తెలియన వ్యక్తి చేతిలో సంచితో కనిపించాడు. సీఎస్పీ కాలనీ వైపు వెళ్తున్న అతడిని పోలీసులు ప్రశ్నించేందుకు వెళ్లే క్రమంలో గమనించిన అతడు పారిపోయేందుకు ప్రయత్నించాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఆ వ్యక్తిని పట్టుకొని విచారించారు. సీపీఐ మావోయిస్ట్ పార్టీ సభ్యుడు ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా నాదేళ్ల మండలం సాతులూరు గ్రామానికి చెందిన వాడిగా పోలీసుల విచారణలో వెల్లడైంది.

వాల్‌పోస్టర్లు అతికించేందుకు వచ్చి..
బీఎస్సీ(నర్సింగ్) పూర్తి చేసిన అవినాష్ తన స్వగ్రామం సాతులూరులో ప్రింటింగ్ ప్రెస్ నడిపిస్తున్న క్రమంలో స్థానిక ప్రజాసంఘాల బాధ్యులు కరపత్రాల ముద్రణ కోసం అతడి వద్దకు వచ్చేవారు. ఈ నేపథ్యంలో సీపీఐ(మావోయిస్టు) పార్టీ భావజాలం పట్ల అవినాష్ ఆకర్షితుడై సుమారు రెండు సంవత్సరాల నుంచి ఆ పార్టీ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాడు. ప్రస్తుతం మావోయిస్టు పార్టీ సింగరేణి కార్మిక సమాఖ్య విభాగం ఆదేశాల మేరకు గోదావరిఖనిలో సికాస కార్యకలాపాలను విస్తరించేందుకు వచ్చినట్లు అవినాష్ ఒప్పుకున్నాడు. గురువారం రాత్రి గోదావరిఖనిలో వాల్ పోస్టర్లు అతికించేం దుకు వచ్చిన అవినాష్‌ను పెట్రోలింగ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సీపీ రెమారాజేశ్వరి పేర్కొన్నారు. అవినాష్ వద్దనుంచి వాల్ పోస్టర్లు స్వాధీనం చేసుకున్నట్లు సీపీ వెల్లడించారు.

ప్రశ్నించే వారినే ఎన్నుకోవాలి

- ఏఐటీయూసీ అధ్యక్షుడు సీతారామయ్య



మాట్లాడుతున్న సీతారామయ్య

కోల్‌సిటీ, గోదావరిఖని
సింగరేణి కార్మికుల పక్షాన నిలబడి వారి హక్కుల సాధన కోసం ప్రశ్నించే కార్మిక సంఘాన్నే ఎన్నుకోవాలని ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య కార్మికులను కోరారు. డిసెంబర్ 27న జరిగే సింగరేణి కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచారంలో శుక్రవారం ఆయన పార్టీ కార్యవర్గంతో కలసి పలు మైన్‌ల వద్ద గేట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. ఆర్జీ-1 ఏరియా జీడీకే టూ ఇంక్లైన్, ఓసీపీ-5 గేట్ మీటింగ్‌లలో మాట్లాడుతూ సింగరేణిలో అధికారపార్టీ అండతో మనుగడ సాగించే సంఘాలు ఉద్యమాలు చేపట్టలేవని, కార్మికుల పక్షాన నిలబడలేవని అన్నారు. అధికార పార్టీలకు చెందిన సంఘాల సభ్యులు కేవలం పైరవీలకే పరిమితమవుతారని ఆరోపించారు. ప్రశ్నించే సంఘాలకే కార్మికులు మద్దతు తెలపాలని, కార్మికుల హక్కుల కోసం నిజాయితీగా పనిచేసే చుక్క గుర్తుకే ఓటు వేయాలని కోరారు. కార్మికుల సొంత ఇంటి పథకం, పేర్లమార్పు, క్యాడర్ స్కీమ్ అలవెన్స్‌ల పెంపు, మెడికల్ కాలేజీలో 50 శాతం సీట్ల రిజర్వేషన్ కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తామని సీతారామయ్య హామీ ఇచ్చారు. ఆయన వెంట సంఘం ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపెల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం పాటు పి. రామస్వామి, పి.వెంకటయ్య, శంకర్, నాగేందర్, వెంకటస్వామి, శ్రీధర్, జి ప్రభుదాస్, భోగ సతీష్ బాబు, రాయుడు శ్రీనివాస్, గోవిందరాజులు, అరకాల సుధాకర్, సోహెల్ ,డి సునీంద్రఉన్నారు.

చేరికలు..
జీడీకే-2 ఇంక్లైన్‌లో వివిధ సంఘాలకు చెందిన కార్మికులు సుమారు 50 మంది ఏఐటీయూసీలో చేరారు. వారికి సీతారామయ్య, ఎల్లాగౌడ్ కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. యూనియన్ గెలుపునకు కృషి చేయాలని కోరారు.

13న జాబ్ మేళా నిర్వహణ

జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు

నవ తెలంగాణ- పెద్దపల్లి
జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈ నెల 13న బుధవారం రోజున ఉదయం 11 గంటలకు పెద్దపల్లి బస్టాండ్ దగ్గర గల ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటిఐ)లో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతిరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతీ, యువకులు హైదరాబాద్‌లోని అపోలో ఫార్మసీలో ఫార్మసిస్ట్, ట్రైని ఫార్మాసిస్ట్, ఫార్మసీ ట్రైని, ఫార్మసీ అసిస్టెంట్, రిటైల్, ట్రైని అసోసియేట్, ప్రొడక్ట్ అడ్వైజర్ ఉద్యోగాల కొరకు డి-ఫార్మసీ, బి-ఫార్మసీ, ఎం-ఫార్మసీ, డిగ్రీ, బీబీఎం, ఇంటర్, పదోతరగతి అర్హతలు గల వారు సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో, పూర్తి సమాచారంతో జాబ్ మేళాకు హాజరు కావాలని, ఎంపిక కాబడిన వారికి నెలకు వేతనము ఉద్యోగ స్థాయిని బట్టి ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకు 89853 36947, 95026 42441, 98858 24326 ఫోన్ నంబర్‌లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు

రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థిని ఎంపిక



విద్యార్థినిని అభినందిస్తున్న కరస్పాండెంట్

నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్
స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థిని ఎంపికయ్యారు.ఈనెల 7వ తేదీన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్-14 హ్యాండ్ బాల్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచిర్యాల జిల్లా భీమారంలో ఈనెల 8 నుండి 10వ తేదీ వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థిని ఆసర్ల దివ్యశ్రీ ఎంపికైనట్లు ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ అహ్మద్, ప్రధానోపాధ్యాయులు హకీం ఖాన్ విద్యార్థినిని అభినందించారు.

వార్డు ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యం

- 8వ వార్డు కౌన్సిలర్ బొంకూరి భాగ్యలక్ష్మి
- 8వ వార్డులో స్వచ్ఛ శుక్రవారం



మురికి కాలువలు శుభ్రం చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్
వార్డు ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యమని 8వ వార్డు కౌన్సిలర్ బొంకూరి భాగ్యలక్ష్మి అన్నారు.శుక్రవారం పెద్దపల్లి పురపాలక సంఘం పరిధిలోని 8వ వార్డు నారాయణస్వామి నగర్‌లో స్వచ్ఛ శుక్రవారం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్, సేవారత్నా అవార్డు గ్రహీత బొంకూరి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వార్డు ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. స్వచ్ఛ శుక్రవారంలో భాగంగా డ్రైనేజీలను శుభ్రం చేయించి, బ్లీచింగ్ పౌడర్ ను చల్లించి, క్లోరినేషన్ పనులను చేయించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అల్క జవాన్ కనుకుంట్ల కర్ణాకర్, సిబ్బంది ఎల్లమ్మ అనంత,రాజులు పాల్గొన్నారు.

విద్యుత్‌కు అంతరాయం

నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్
పట్టణంలోని రంగంపల్లి, గుండమ్మ కట్ట (పెద్దపల్లి టౌన్) సబ్ స్టేషన్‌ల పరిధిలో గల 33/11 కేవీ విద్యుత్ లైన్లు, సబ్ స్టేషన్‌ల మరమ్మత్తుల కారణంగా రంగంపల్లి, పెద్దపల్లి, చందపల్లి, నిట్టూరు, నిమ్మనపల్లి , పెద్ద బొంకూర్, పెద్దకల్వలలలో శనివారం ఉ. 08: 30 నుండి మ.1:00 గం.లవరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని సహాయక డివిజనల్ ఇంజినీర్ ఎమ్. సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

గంజాయి స్వాధీనం



పోలీసుల అదుపులో నిందితుడు, స్వాధీనం చేసుకున్న గంజాయి

నవతెలంగాణ-కోల్‌సిటీ:
ఓ ఇంట్లో అక్రమంగా దాచి పెట్టిన 450 గ్రాములు గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు దానిని నిల్వ చేసిన యువకుడిని శుక్రవారం గోదావరిఖనిలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల మేరకు.. గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పరుశురాంనగర్‌లోని ఓ ఇంట్లో గంజాయి నిల్వ ఉంచినట్లు వచ్చిన సమాచారం మేరకు ఆ ఇంట్లో టాస్క్‌ఫోర్స్ పోలీసులు తనిఖీలు చేపట్టగా 450 గ్రాములు డ్రై గంజాయి పట్టుబడింది. దీని విలువ సుమారు రూ.10 వేలు ఉంటుంది.దురాలవాట్లుకు బానిసై, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదగించాలన్న ఉద్దేశంతో ఎమ్‌డీ గౌస్ పాషా అనే యువకుడు మహారాష్ట్ర లోని బల్లార్ష నుంచి తీసుకువచ్చి గోదావరిఖనిలో అమ్ముతున్నట్లు పోలీసులు గుర్తించారు. గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు తదుపరి విచారణ కోసం నిందితుడిని గోదావరిఖని వన్ టౌన్ పోలీసులకు అప్పగించారు.

జీవితం జీవించడానికే

అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్

నవతెలంగాణ- పెద్దపల్లి



జీవితం జీవించడానికని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని, కష్టాలు ఎదురైనప్పుడు ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలని అడిషనల్ కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్‌లాల్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను అదనపు కలెక్టర్ జీవీశ్యామ్ ప్రసాద్ లాల్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, ఆత్మహత్య ప్రయత్నం చేసుకునే వ్యక్తుల పట్ల సమాజం స్వాంతన చేకూర్చి మానసిక ధైర్యాన్ని నింపాలని, తనకూ ఎవరూ లేరనే అగాధాన్ని పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలని, కష్టాల్లో ఉన్న వ్యక్తికి తనకు ఉన్న అన్నిదారులు మూసుకుపోయినప్పుడు, ఆత్మహత్య ప్రయత్నం అనే దారి తెరుచుకుంటుందని, ఆ ప్రమాదకర క్షణంలో మేమున్నామంటూ భరోసానిస్తే బయట పడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ పరికిపండ్ల అశోక్, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ, సింగిల్ విండో మాజీ చైర్మన్ బూర ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్ బాబును కలిసిన బొంకూరి సన్ని



మంత్రికి పుష్పగుచ్ఛం అందిస్తున్న బొంకూరి సన్ని

నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్
తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుని హైదరాబాద్‌లోని వారి స్వగృహంలో శుక్రవారం తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి సురేందర్ సన్ని మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.

టీబీజీకేస్ గెలుపునకు కృషి చేయాలి: టీబీజీకేస్



మాట్లాడుతున్న వెంకట్రావు

గోదావరిఖని టౌన్, నవతెలంగాణ
సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో టీబీజీకేఎస్‌ను గెలిపించాలని ఆ సంఘం అధ్యక్షుడు వెంకట్రావు కోరారు. టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపుమేరకు శుక్రవారం ఆ సంఘం కేంద్రీయ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యువతకు 65 శాతం నుంచి 70 శాతం వరకు ఉద్యోగాలు కల్పించడం ఎజెండగా వెళ్తామన్నారు. టీబీజీకేస్ గెలుపుకు ప్రతినాయకుడు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. జీవన్, దామోదర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ఆర్‌జీ1, 2, 3 ఏరియాల కార్యకర్తలు హాజరయ్యారు. మిరియాల రాజిరెడ్డి, కింగర్ల మల్లయ్య, నూనె కొమరయ్య, దేవా వెంకటేశం, కనకం శ్యామ్ సన్, ఐలి శ్రీనివాస్, గౌతమ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

లైంగిక వేధింపుల నివారణ చట్టంపై అవగాహన



మాట్లాడుతున్న జీఎం శ్రీనివాస్

కోల్‌సిటీ-నవతెలంగాణ
పనిప్రదేశాల్లో మహిళా ఉద్యోగులకు ఎదరయ్యే లైంగిక వేధింపులు, సంబంధిత చట్టాలపై అవగాహన సదస్సును శుక్రవారం ఆర్‌జీ-1 ఏరియా జీఎం కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించారు. ఏరియా పరిధిలోని అన్ని గనులు, పలు విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులు, అధికారులు హాజరు కాగా జీఎం చింతల శ్రీనివాస్ పనిప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ, నిషేధం, సంస్కరణలకు సంబంధించిన 2013 చట్టంపై అవగాహన కల్పించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ చట్టం వర్తిస్తుందన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 15 ప్రకారం లైంగిక వేధింపులు స్త్రీ ప్రాథమిక హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందని, ఎవరైనా లైంగిక వేధింపులకు గురి చేస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో యస్ఓటు జీఎం రామ్మోహన్, ఎజీయం పర్సనల్ సి.హెచ్ లక్ష్మి నారాయణ, సీనియర్ పివో శ్రావణ్ కుమార్, గౌరవ కమిటీ సభ్యులు లా ఆఫీసర్ అఫ్రీన్ సుల్తానా, ఏరియా హాస్పిటల్ రత్నమాలా, సింగరేణి స్కూల్ తెలుగు పండిట్ శశికళ అన్ని గనులు, డిపార్ట్మెంట్ మహిళా ఉద్యోగులు పాలొన్నారు.

ఐఎన్‌టీయూసీని గెలిపించాలి




గోదావరిఖని టౌన్, నవతెలంగాణ:
సింగరేణి కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆ సంఘం ఆర్‌జీ-1 ఏరియా వైస్ ప్రెసిడెంట్ సదానందం కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఏరియా పరిధిలోని సీఎస్‌పీ, సివిల్, ఏరియా ఆస్పత్రిలో పర్యటించి కార్మికుల సమస్యలు తెలుసుకున్నారు. ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వం బలపరచి గడియారం గుర్తు పై ఓటు వేయాలని కోరారు. తమ సంఘం అధికారంలోకి వస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కేంద్ర ప్రచార ఇంచార్జ్ వికాస్ కుమార్ యాదవ్, కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ దేవుల పల్లి రాజేందర్, నాయకులు రవి కుమార్, పోచయ్య, మల్లికార్జున్, బ్రాంచ్ కో ఆర్డినేటర్ అన్వేష్, బ్రాంచ్ సెక్రెటరీలు జగన్మోహన్, సాగర్, నాగరాజు, శ్రీనివాస్, సమ్మయ్య యాదవ్, పోలు మహేష్ బాబు, గంగాధర్, మహిళ నాయకురాలు దార సుశీల పిట్ సెక్రెటరీలు గణపతి దామోదర్, అశోక్ చక్రవర్తి, శ్రీనివాస్, నర్సయ్య, ఆంజనేయులు, చంద్రరెడ్డి, వెంకటస్వామి, కుమారస్వామి, అల్లావుద్దీన్,రాజయ్య పాల్గొన్నారు

బీటీ రోడ్డుపై కేజీ వీల్స్‌తో ట్రాక్టర్

పాడవుతున్న బీటీ రోడ్డు... ఆందోళన వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

నవతెలంగాణ-జూలపల్లి/ఎలిగేడు



బీటీ రోడ్డుపై కేజీ వీల్ ట్రాక్టర్

ఎలిగేడు మండలం నుంచి సుల్తానాపూర్ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి నూతనంగా బీటీ రోడ్డు వేశారు. ఇట్టి రోడ్డుపై నిబంధనలకు విరుద్ధంగా ఎలిగేడు సుల్తానాపూర్ కు వెళ్లే ప్రధాన రహదారిపై కేజీ విల్ ట్రాక్టర్ నవ తెలంగాణ కెమెరాకు చిక్కింది. వరి నారుమళ్ళ సీజన్ ప్రారంభం కావడంతో ఇలా రోడ్డుపై నుంచి కేజీ వీల్స్ వెళ్తే బీటీ రోడ్డు దెబ్బతింటుందని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సీఐటీయూను ఆదరించాలి

గోదావరిఖని, నవతెలంగాణ:



మాట్లాడుతున్న నాయకులు

సింగరేణి కార్మికం సంఘం ఎన్నికల్లో సీఐటీయూని గెలిపించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజారెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగం గా శుక్రవారం అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ గని వద్ద నిర్వహిం చిన గేట్ మీటింగ్‌లో ఆయన కార్మికులతో మాట్లాడారు. సింగరేణిలో కార్మికుల సొంత ఇంటి పథకంపై సీఐటీయూ అలుపెరగని పోరాటం చేస్తోందని అన్నారు. కార్మికుల పిల్లలకు విద్య, కార్మిక కుటుంబాలకు వైద్యం, మంచినీటి సౌకర్యం, ఇతర సదుపాయాల కల్పనపై తమ సంఘం తరపున నిరంతర పోరాటాలు చేస్తున్నామన్నారు. కార్మికుల సమస్యలపై కాకుండా కేవలం పదవులు, పైరవీలు కోసం పనిచేసే యూనియన్లను కార్మికులు తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో భూపాల్, తుమ్మల రాజారెడ్డి, దొమ్మటి కొమురయ్య, దేవర రవికుమార్, వెంకటేశ్వర్లు, అహ్మద్ పాషా, వేణుగోపాల్, ప్రభాకర్, జరపుల రవి, రంజిత్, జయరామ్, రాజేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల అందజేత

నవతెలంగాణ-జూలపల్లి



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న అతిక్ పాషా

జూలపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎస్సీ కాలనీలోని విద్యార్థులకు దుద్దిళ్ల శ్రీపాదరావు జ్ఞాపకార్థం 15 మంది విద్యార్థులకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి అతిక్ పాషా ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో ఫకీర్ మహమ్మద్, కొలిపాక కమలాకర్, పాటకుల మహేష్, శీను, అభి, హరీష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.